

# వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...
PRGI No: TGTEL/26/A2290








ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 45 వెల : 4 పేజిలు : 08 ఆదివారం 14 - 06 - 2026


# టీఎంసీలో ముదురుతున్న సంక్షోభం..



- కేంద్ర మంత్రితో మమత సన్నిహితుడు భేటీ
- టీఎంసీలో ముదురుతున్న అంతర్గత సంక్షోభం
- కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్‌తో సుదీప్ బందోపాధ్యాయ భేటీ
- ఎన్డీఏకు మద్దతిచ్చేందుకు సిద్ధమైన 20 మంది టీఎంసీ ఎంపీలు
- లోక్‌సభ స్పీకర్‌ను కలిసి ప్రత్యేక బ్లాక్‌గా గుర్తించాలని కోరనున్న తిరుగుబాటు వర్గం
- పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత మొదలైన విభేదాలు

**వార్త వేకువ ,ఢిల్లీ, జూన్ 13 :**
పశ్చిమ బెంగాల్‌లో అధికార పీఠాన్ని కోల్పోయిన తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో అంతర్గత సంక్షోభం తీవ్రతరమవుతోంది. పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితుడు, సీనియర్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ శనివారం ఢిల్లీలో కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌తో భేటీ కావడం - మిగతా 2 లో

# కుప్పకూలిన భారత వాయుసేన ఎ.ఎన్-32 విమానం

- అసోంలోని జోర్హాట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ప్రమాదం
- ల్యాండింగ్ సమయంలో కూలిన ఎాచీ-32 విమానం
- పైలట్ మృతి చెందినట్లు అనుమానాలు
- ప్రమాద కారణాలపై దర్యాప్తు ప్రారంభం



**వార్త వేకువ ,ఢిల్లీ, జూన్ 13 :**
అసోంలోని జోర్హాట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో శనివారం భారత వాయుసేనకు చెందిన ఎ.ఎన్-32 రవాణా విమానం ప్రమాదానికి గురైంది. ల్యాండింగ్ కోసం ప్రయత్నిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి.వాయుసేనకు చెందిన ఈ కార్గో విమానం జోర్హాట్‌లోని వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగిన రౌరియా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ పరిధిలోనే కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. - మిగతా 2 లో



# ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ నియామకం

- జూన్ 30న బాధ్యతలు స్వీకరణ
- త్వరలో పదవీ విరమణ చేయనున్న జనరల్ ఉపేంద్ర ద్వివేది
- ఆయన స్థానంలో లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ బాధ్యతలు స్వీకరణ

**వార్త వేకువ ,ఢిల్లీ, జూన్ 13 :**
భారత తదుపరి ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ నియామకమయ్యారు. ఈ మేరకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆర్మీ చీఫ్‌గా ఉన్న జనరల్ ఉపేంద్ర ద్వివేది పదవీ విరమణ కానున్న నేపథ్యంలో ధీరజ్ సేథ్ ఆ బాధ్యతలను చేపట్టనున్నారు. ఈనెల 30న లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు బాధ్యతలు స్వీకరిస్తారు. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ది ఆర్మీ స్టాఫ్‌గా ఉన్న ఆయనకు సైనిక వ్యూహాల్లో అపారమైన అనుభవం ఉంది. ధీరజ్ సేథ్‌కు సైనిక - మిగతా 2 లో



## కూటమి ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు

- ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల
- సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ అయిందన్న షర్మిల
- అప్పులు చేయడంలో ప్రభుత్వం రికార్డులు సృష్టిస్తోందని ఎద్దేవా
- పాలన అంతా మాయాబజార్ లా కనిపిస్తోందని విమర్శ

**వార్త వేకువ , అమరావతి, జూన్ 13 :**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న తరుణంలో... ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. ఎన్నికల - మిగతా 2 లో

# రెండేళ్లలోనే కూటమి ప్రభుత్వం విఫలం



- వైసీపీ శాసనమండలి పక్ష నేత బొత్స సత్యనారాయణ
- నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయన్న బొత్స
- రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని విమర్శ
- సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయని నిలదీత

**వార్త వేకువ , అమరావతి, జూన్ 13 :**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తికాకముందే అన్ని రంగాల్లో విఫలమైందని వైసీపీ శాసనమండలి పక్ష నేత బొత్స సత్యనారాయణ - మిగతా 2 లో

# పెట్టుబడులే లక్ష్యం

## నేడు సింగపూర్‌కు సీఎం చంద్రబాబు

- సింగపూర్ పర్యటనలో కీలక భేటీలు
- సింగపూర్ ప్రధాని, మంత్రులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం
- అమరావతి నిర్మాణంపై సుర్బానా జురాంగ్ సంస్థతో చర్చలు
- 2026 సీఐఐ భాగస్వామ్య సదస్సు రోడ్‌షోలో పాల్గొననున్న ముఖ్యమంత్రి



**వార్త వేకువ , అమరావతి, జూన్ 13 :**
ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సింగపూర్‌లో పర్యటించనున్నారు. జూన్ 14 నుంచి సాగే ఈ పర్యటనలో రాష్ట్రానికి, ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు సమీకరించడంపై ఆయన ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇందుకోసం రేపు ఉదయం బెంగళూరు నుంచి ఆయన సింగపూర్‌కు బయలుదేరి వెళ్లనున్నారు. ముఖ్యమంత్రి వెంట పురపాలక శాఖ మంత్రి నారాయణ, పలువురు ఉన్నతాధికారులు కూడా ఈ పర్యటనకు వెళ్లనున్నారు.పర్యటనలో భాగంగా చంద్రబాబు సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో పాటు ఆ దేశ ఉప ప్రధాని, వాణిజ్య మంత్రి గాన్ కిమ్ యాంగ్, విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్, హోం మంత్రి షణ్ముగమ్ వంటి కీలక నేతలతో సమావేశమవుతారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న - మిగతా 2 లో

## కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

# కార్యకర్తలకు దిశానిర్దేశం



- సిరిసిల్లలో పార్టీ శ్రేణులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు
- తనపై కోపంతో స్థానిక నేతలను వేధించొద్దని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి
- ధాన్యం కొనుగోళ్లలో గన్నీ బ్యాగుల కొరతపై విమర్శలు

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 13 :**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం సిరిసిల్లలో నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన, - మిగతా 2 లో



## కాంగ్రెస్‌లో కలకలం.. షబ్బీర్ అలీకి ఏఐసీసీ షోకాజ్ నోటీసులు

- మహిళలు, పార్టీ నాయకత్వంపై షబ్బీర్ అలీ అనుచిత వ్యాఖ్యలు చేసినట్టు ఆరోపణలు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్టు ప్రచారం
- సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఆడియో

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 13 :**
కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. - మిగతా 2 లో

# కోవర్టుల సంగతి తేలుస్తాం

## వ్యవహారాన్ని రేవంత్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు


- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ
- ఆమెకు సంబంధించిన వివరాలను లీక్ చేసిన తెలంగాణ కాంగ్రెస్ నేత
- అంతర్గత విచారణ ప్రారంభమైందన్న మహేశ్ గౌడ్



**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 13 :**
మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ తెలంగాణ కాంగ్రెస్‌లో తీవ్ర చర్చకు దారితీసింది. మీనాక్షిపై ఒక కేసు ఉన్నట్టు తెలంగాణ కాంగ్రెస్ నేతే లీక్ ఇచ్చాడని బీజేపీ నేత ఒకరు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఈ వ్యవహారంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ అంశాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం, రాష్ట్ర నాయకత్వం అత్యంత సీరియస్‌గా తీసుకున్నట్లు వెల్లడించారు. నామినేషన్ తిరస్కరణకు దారితీసిన పరిస్థితులు ఏమిటి, ఎక్కడ పొరపాటు జరిగింది, దీనికి బాధ్యులు ఎవరు అనే విషయాలపై ఇప్పటికే అంతర్గత విచారణ ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, ఎక్కడ లోపం జరిగిందో, ఎవరి పాత్ర ఉందో సమగ్రంగా సమీక్షిస్తున్నారని చెప్పారు.కాంగ్రెస్‌లో ఉండి ప్రత్యర్థి పార్టీలకు లాభం చేకూర్చే కోవర్టులను త్వరలోనే గుర్తిస్తామని మహేశ్ గౌడ్ హెచ్చరించారు. - మిగతా 2 లో

# సంపాదకీయం

## చిన్న ఉత్పత్తితోనే పెద్ద ఉపాధి!




వస్తు ఉత్పత్తికి పెద్ద పరిశ్రమలు మాత్రమే అనుకూలమనే వాదన ప్రపంచవ్యాప్తంగా ఉంది. కానీ కొన్ని దేశాలు పారిశ్రామిక వికేంద్రీకరణ అమలు జరిపి, విజయవంతంగా వస్తువులను ఉత్పత్తి చేస్తున్నాయి. వస్తు ఉత్పత్తిని వికేంద్రీకరించడం అంటే చిన్న చిన్న ఉత్పత్తి కేంద్రాలను స్థాపించడం. ఒక పెద్ద వస్తువును విడగొట్టి తయారు చేయడం. దీనివల్ల పరిశ్రమలు అన్ని జిల్లాలలో అన్ని గ్రామాలలో ఏర్పాటుచేసే అవకాశం కలుగుతుంది. ఉద్యోగ అవకాశాలు గ్రామాల్లో మెరుగుపడతాయి. అప్పుడు యువత పట్టణాల బాట పట్టదు. నగరాల మీద ఒత్తిడి కూడా తగ్గుతుంది. సాంకేతిక అంశాలతో కూడిన ఉత్పత్తిని ఇలా వికేంద్రీకరించడం వల్ల ఉత్పత్తి సామర్థ్యం కూడా మెరుగుపడుతుంది. నాణ్యమైన ఉత్పత్తులు తయారవుతాయి. దీనివల్ల ప్రభుత్వాలకు పెద్ద ఎత్తున రాయితీలు కల్పించాల్సిన అవసరమూ తగ్గుతుంది. ఆర్థికంగా ప్రభుత్వానికి లాభం చేకూరుతుంది.దీనితో పాటు ప్రభుత్వం సొంత సాంకేతికతను అంటే గ్రామాల్లో ఉండే చేతి వృత్తులను, చేతి పనులను గుర్తించి, ప్రోత్సహించాలి. వాటికి తగిన సౌకర్యాలు కల్పించడం వల్ల పెద్ద మొత్తంలో ఉపాధిని కలిగించవచ్చు. భారతదేశంలో వ్యవసాయం తర్వాత చేనేత, చేతివృత్తులే ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ఇప్పుడు మనం వాటి నుంచి వైదొలగి యాంత్రీకరణను ప్రోత్సహించాం. అందువల్ల గ్రామాలలో ఉపాధి లేక యువత నగరాల బాట పడుతోంది. పరిశ్రమలు స్థాపించేందుకు కొంత పరిశోధన చేయాల్సి ఉంటుంది. ఏయే ప్రాంతాలలో ఏయే ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి. వాటిని ఏ పరిశ్రమలుగా వృద్ధి చేయొచ్చు అనే విషయం పరిశీలించాలి.ఉదాహరణకు ఉత్తరాంధ్ర వెంబడి ఉన్న తూర్పు కనుమల నుంచి వచ్చే అటవీ ఉత్పత్తులను పరిశ్రమలుగా మార్చవచ్చు. తూర్పు కనుమల్లో పనస, చింతపండు, కాఫీ విరివిగా లభిస్తుంది. వీటిని పరిశ్రమలుగా మార్చవచ్చు. అలాగే ఇక్కడి అటవీ ప్రాంతంలో చాలా రకాలైన వనమూలికలు, సహజమైన రంగులు లభిస్తాయి. వీటిని పెద్ద ఎత్తున విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చి అమ్మవచ్చు. ఇక్కడ ఉండే సహజమైన చలి వాతావరణం మొక్కల ఉత్పత్తికి అనుకూలంగా ఉంటుంది. దీనిని ఆసరా చేసుకుని మొక్కల ఉత్పత్తి పరిశ్రమను ఏర్పాటు చేయవచ్చు. దీనివల్ల గిరిజన యువతకు ఉపాధి లభిస్తుంది. నాణ్యమైన మొక్కలను ఉత్పత్తి చేసి భారతదేశమంతటా అమ్మవచ్చు. కరక్కాయ, ఎర్రచందనం, నరమామిడి, తెల్ల మద్ది, నల్ల మద్ది వంటి అనేక రకాలైన చెట్లు ఈ ప్రాంతంలో ఉన్నాయి. వీటిని సహజమైన రంగులను తయారు చేయడానికి వినియోగించవచ్చు. అలాగే గ్రామాల్లో ఉన్న కమ్మరి, కుమ్మరి, చేనేత, బొమ్మల తయారీ వంటి వృత్తులను గుర్తించి ఆయా ప్రాంతాలలో తయారీ కేంద్రాలను నెలకొల్పడం ద్వారా స్థానిక కులవృత్తిదారులకు ఉపాధి కల్పించవచ్చు. కానీ ఇప్పుడు జరుగుతున్నది దీనికి భిన్నంగా ఉంది.పెద్ద పెద్ద పరిశ్రమలను ఆహ్వానించి వాళ్లకు వేలాది కోట్ల రూపాయలు విలువచేసే సహజ వనరులను ఉచితంగా అందిస్తున్నాం. ఈ పరిశ్రమల నుంచి పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తుంది అనుకోవడం ఒక భ్రమ. సాంకేతికత అభివృద్ధి చెందిన ఈ కాలంలో మనుషులు చేసే పనులు తగ్గిపోయాయి. అలాగే ఒక ప్రాంతంలో పరిశ్రమను ఏర్పాటు చేస్తే అక్కడి స్థానికులను కార్మికులుగా మాత్రమే పనిలోకి తీసుకుంటున్నారు. సాంకేతిక నిపుణులను, ఉన్నతాధికారులను బయట నుంచే తీసుకువస్తారు. పైగా, ఈ పెద్ద పరిశ్రమల వల్ల స్థానికంగా ఉండే సహజ వనరులైన నీరు, గాలి కలుషితం కావడం తప్ప పెద్దగా ప్రయోజనం ఏమీ ఉండదు. విదేశాల నుంచి వచ్చిన కంపెనీలు సంపదను తమ వెంట తీసుకుపోతాయి.స్వదేశీ పారిశ్రామిక విధానాన్ని రూపొందించి ప్రభుత్వాలు పరిశోధనలను పెంచడం ద్వారానే చిన్న ఉత్పత్తి రంగాన్ని అభివృద్ధి చేయవచ్చు. మన దగ్గర ఉన్న వనరులను ఉపయోగించుకొని ఉత్పత్తి రంగాన్ని బలోపేతం చేసుకోవాలి. దీని ద్వారా మన ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. విదేశీ మారకద్రవ్యం కూడా లభిస్తుంది. సుశిక్షితులైన ఉద్యోగులు తయారవుతారు. గ్రామాలలో ఉపాధి పెరుగుతుంది. ఈ దిశగా ప్రణాళికలు రూపొందించేలా రూపకర్తలు ఆలోచిస్తే మన పరిశ్రమలకు మేలు జరుగుతుంది.

# రెండేళ్లలోనే కూటమి ప్రభుత్వం విఫలం



**మొదటిపేజీ తరువాయి -** విమర్శించారు. విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరగడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బొత్స పేర్కొన్నారు. రైతులకు తమ పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, జొన్న, మామిడి పంటలకు కూడా కనీస మద్దతు ధర అందడం లేదని అన్నారు. ఆక్వా రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని ఆరోపించారు. విద్యాశాఖను మంత్రి నారా లోకేశ్‌కు అభివృద్ధి కోసం అప్పగించారా లేక దాన్ని నిర్వీర్యం చేయడానికా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్, సూపర్ సెవన్ హామీలు ఏమయ్యాయని నిలదీశారు. ఆడబిడ్డ నిధి పథకాన్ని ప్రభుత్వం దాదాపు పక్కన పెట్టిందని విమర్శించారు.ఇటీవల తిరుపతిలో నిర్వహించిన సభను విజయోత్సవ సభగా కాకుండా 'వెన్నుపోటు ఉత్సవం'గా అభివర్ణిం చిన బొత్స, టీడీపీని 'వెన్నుపోటు పార్టీ'గా పేర్కొన్నారు. రైతులు యూరియా కోసం ఒడిశా నుంచి ఒక్కో బస్తా రూ.600 చొప్పున కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆరోపించారు.ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ఈ ప్రభుత్వానికి ఒక్క నిమిషం కూడా అధికారంలో కొనసాగే హక్కు లేదని బొత్స వ్యాఖ్యానించారు. 'రెండేళ్ల వెన్నుపోటు' ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్
## కార్యకర్తలకు దిశానిర్దేశం



**మొదటిపేజీ తరువాయి -** పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తనతో ఉన్న వ్యక్తిగత విభేదాల కారణంగా సిరిసిల్లలోని బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ చీరల ఆర్డర్లను రద్దు చేయడం ద్వారా స్థానిక చిన్న తరహా పరిశ్రమలను ప్రభుత్వం దెబ్బతీసిందని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కనీసం గన్నీ బ్యాగులు కూడా అందుబాటులో లేవని, ఉన్నవాటిని ఇతర అవసరాలకు మళ్లించారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 900 రోజులైనా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పార్టీ ముఖచిత్రంగా ప్రాజెక్ట్ చేయాలని, ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## పెట్టుబడులే లక్ష్యం..
## నేడు సింగపూర్‌కు సీఎం చంద్రబాబు



**మొదటిపేజీ తరువాయి -** అవకాశాలను, ప్రభుత్వ విధానాలను వారికి వివరించనున్నారు. తొలుత సింగపూర్‌లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో భేటీ అయి పర్యటన అజెండాపై చర్చిస్తారు.పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు గూగుల్ క్లౌడ్, జీఐసీ, వైసీహెచ్ లాజిస్టిక్స్ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు భేటీ కానున్నారు. స్టార్టప్ వెంచర్ క్యాపిటలిస్టులతో జరిగే రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ అధ్యక్షుడితోనూ సమావేశమై విద్యా రంగంలో భాగస్వామ్యంపై చర్చిస్తారు. ఈ పర్యటనలో అత్యంత కీలకమైన అంశం రాజధాని అమరావతి. రాజధాని మాస్టర్ ప్లాన్ రూపొందించిన సుర్బానా జురాంగ్ సంస్థ ప్రతినిధులతో అమరావతి ప్రణాళికపై ప్రత్యేకంగా సమావేశం కానున్నారు.పర్యటనలో భాగంగా 'వరల్డ్ సిటీస్ సమ్మిట్'లో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం 2026లో విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు సన్నాహకంగా ఏర్పాటు చేసిన బిజినెస్ రోడ్‌షోలో చంద్రబాబు పాల్గొంటారు. పర్యటన ముగించుకుని 16న రాత్రి 10 గంటలకు ఆయన తిరిగి స్వదేశానికి రానున్నారు. ముఖ్యమంత్రి వెంట పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, సీఆర్డీఏ అధికారుల బృందం కూడా ఈ పర్యటనలో పాల్గొంటుంది.

# టీఎంసీలో ముదురుతున్న సంక్షోభం..



**మొదటిపేజీ తరువాయి -** రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. ఈ సమావేశంలో తిరుగుబాటు ఎంపీ శతాబ్ది రాయ్ సైతం పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీకి చెందిన సుమారు 20 మంది లోక్‌సభ సభ్యులు తమను ప్రత్యేక బృందంగా గుర్తించాలని కోరుతున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం.ఇటీవల వెలువడిన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో టీఎంసీ ఓటమి పాలవగా, బీజేపీ నేత సువేందు అధికారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ ఓటమి అనంతరం పార్టీలో మొదలైన విభేదాలు ఇప్పుడు పార్లమెంటు స్థాయికి చేరాయి. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం నుంచి తప్పించుకునేందుకు, బీజేపీలో విలీనం కాకుండానే ఎన్డీఏకు మద్దతు ఇవ్వాలని తిరుగుబాటు వర్గం భావిస్తోంది. కాకోలీ ఘోష్ దస్తీదార్ వంటి నేతల నేతృత్వంలో తామే అసలైన టీఎంసీ అని ఈ వర్గం వాదిస్తోంది.తిరుగుబాటు ఎంపీ జగదీష్ బసునియా వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ బృందం ఆదివారం ఢిల్లీలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారిని, సోమవారం (జూన్ 15న) లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలవనుంది. సభలో తమకు ప్రత్యేక సీట్లు కేటాయించాలని వారు స్పీకర్‌ను కోరనున్నారు.తొలుత ప్రచారంలో ఉన్న 19 మంది తిరుగుబాటు ఎంపీల జాబితాలో సుదీప్ బందోపాధ్యాయ పేరు లేదు. అయితే, కేంద్ర మంత్రితో ఆయన నేరుగా సమావేశం కావడంతో పార్టీలో చీలిక లోతుగా ఉందనే విషయం స్పష్టమవుతోంది. అయితే, సుదీప్ తీరుపై టీఎంసీ ఎమ్మెల్యే కునాల్ ఘోష్ తీవ్ర విమర్శలు గుప్పించారు.మరోవైపు, పార్టీ విధేయ వర్గంలోని కొందరు నేతలు ఐక్యత కోసం ప్రయత్నిస్తున్నారు. గతంలో అభిషేక్ బెనర్జీపై విమర్శలు గుప్పించిన కల్యాణ్ బెనర్జీ, తాజాగా ఆయనను "నా కొడుకు వంటివాడు" అంటూ స్వరం మార్చారు.

## కూటమి ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు



**మొదటిపేజీ తరువాయి -** సమయంలో ఊదరగొట్టిన 'సూపర్ సిక్స్' వాగ్దానాలు రెండేళ్ల పాలనలో పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అయ్యాయని ఆమె దుయ్యబట్టారు.రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదని, కేవలం అప్పులు చేయడంలోనే ప్రభుత్వం రికార్డులు సృష్టిస్తోందని షర్మిల ఎద్దేవా చేశారు. 'పబ్లిసిటీ పీక్.. పాలన వీక్', 'అప్పులు ఫుల్.. అభివృద్ధి నిల్' అని విమర్శించారు. ప్రస్తుత పరిపాలన అంతా ఒక 'మాయాబజార్'లా కనిపిస్తోందని, ప్రజలను భ్రమల్లో ముంచేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర పునర్నిర్మాణం చేస్తామన్న హామీ ఎటు పోయిందని నిలదీశారు.బుట్టెడు ఆశలు చూపి ప్రజల నుంచి ఓట్లు దండుకున్న ఎన్డీయే నేతలు, అధికారంలోకి వచ్చాక కేవలం గుప్పెడు హామీలను కూడా సరిగ్గా అమలు చేయలేకపోయారని ఆరోపించారు. ప్రజలను దారుణంగా వంచించిన ఈ ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.

## ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ నియామకం

**మొదటిపేజీ తరువాయి -** విభాగంలో దాదాపు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉంది. జాతీయ రక్షణ అకాడమీ పూర్వ విద్యార్థి అయిన ధీరజ్ 1986లో ఆర్మర్డ్ కార్ప్స్‌లో అధికారిగా భారత సైన్యంలో చేరారు.

## కుప్పకూలిన భారత వాయుసేన ఎ.ఎన్-32 విమానం



**మొదటిపేజీ తరువాయి -** ప్రమాదంలో పైలట్ మృతి చెందినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై అధికారిక నిర్ధారణ ఇంకా వెలువడలేదు. విమానంలో మొత్తం ఎంతమంది సిబ్బంది ఉన్నారన్న వివరాలు కూడా తెలియరాలేదు.ఈ ఘటనపై భారత వాయుసేన స్పందించింది. సరుకుల రవాణాకు ఉపయోగించే ఏఎన్-32 విమానం ల్యాండింగ్ సమయంలో ప్రమాదానికి గురైందని వెల్లడించింది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, ప్రమాదానికి గల కారణాలను గుర్తించేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపింది. ఈశాన్య భారత్‌లో కీలక వాయుసేన స్థావరంగా ఉన్న జోర్హాట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ ప్రాంతీయ వైమానిక కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. కొన్ని నెలల క్రితం కూడా జోర్హాట్ ఎయిర్‌బేస్‌కు సుమారు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న కార్బీ ఆంగ్‌లాంగ్ జిల్లాలో భారత వాయుసేనకు చెందిన సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానం సాధారణ శిక్షణ సమయంలో కుప్పకూలిన విషయం తెలిసిందే. ప్రస్తుతంఏఎన్-32 ప్రమాదంపై మరిన్ని వివరాల కోసం అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

## కాంగ్రెస్‌లో కలకలం.. షబ్బీర్ అలీకి
## ఏఐసీసీ షోకాజ్ నోటీసులు



**మొదటిపేజీ తరువాయి -** కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ ఆడియో క్లిప్ వైరల్ కావడంతో పార్టీ హైకమాండ్ సీరియస్‌గా స్పందించింది. మహిళలను కించపరిచేలా, అలాగే పార్టీ నాయకత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు రావడంతో ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.వైరల్ అయిన ఆడియోలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు మహిళలపై కూడా షబ్బీర్ అలీ అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఆడియో సోషల్ మీడియాలో విస్తృతంగా చక్కర్లు కొట్టడంతో కాంగ్రెస్ అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేయడమే కాకుండా, అంతర్గత వ్యవహారాలను బహిరంగ చర్చకు తీసుకురావడంపై కూడా అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఆయన నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

## కోవర్ట్‌ల సంగతి తేలుస్తాం.. వ్యవహారాన్ని రేవంత్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు



**మొదటిపేజీ తరువాయి -** "లీక్ వీరులు ఎవరో, గ్రీక్ వీరులు ఎవరో త్వరలో అందరికీ తెలుస్తుంది" అని అన్నారు.నామినేషన్ వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పార్టీ నాయకత్వం సంకేతాలు ఇచ్చింది. అంతర్గత విచారణ వేగం పుంజుకోవడంతో లీకుల వెనుక ఉన్న అసలు వ్యక్తులు త్వరలోనే బయటపడే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.

# హైదరాబాద్‌లో అక్రమంగా నివసిస్తున్న ఏడుగురు బంగ్లాదేశీయుల అరెస్ట్

### ఎలాంటి పత్రాలు లేకుండా నివసిస్తున్న బంగ్లాదేశీయులు

### జోగిపేటలోని డిపోర్టేషన్ కేంద్రానికి తరలింపు



హైదరాబాద్‌లో అక్రమ వలసదారులపై పోలీసులు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. జీడిమెట్ల ప్రాంతంలో అక్రమంగా నివసిస్తున్న ఏడుగురు బంగ్లాదేశ్ పౌరులను పోలీసులు అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా పోలీసులు గాజులరామారం హెచ్ఏఎల్ కాలనీలోని ఓ అద్దె ఇంటిపై దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్కడ నివసిస్తున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్టులు, వీసాలు లేదా ఇతర అవసరమైన పత్రాలు లేకుండా వీరు ఉంటున్నట్లు గుర్తించారు. తదుపరి న్యాయపరమైన చర్యల కోసం వారిని మెదక్ జిల్లా జోగిపేటలో ఉన్న డిపోర్టేషన్ కేంద్రానికి తరలించినట్లు అధికారులు తెలిపారు. వారి భారత్ ప్రవేశం, నివాసం, ఇతర వివరాలపై లోతైన దర్యాప్తు కొనసాగుతోంది. బెంగాల్ లోని సువేందు అధికారి ప్రభుత్వం అమలు చేస్తున్న 'గుర్తింపు--తొలగింపు--దేశ బహిష్కరణ' (×ుూవత్‌ఱటవ-=వఎశీజవ-ణవజూశీత్‌) విధానంలో భాగంగా అక్రమ వలసదారులపై చర్యలు మరింత కఠినతరం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో కూడా అదే తరహా తనిఖీలు జరగడం గమనార్హం.

## సంస్కారాలు అందే బాలా రామాయణం ఆచార్య కసిరెడ్డి




**జూన్ 13 (వార్త వేకువ) :** రవీంద్ర భారతి సమావేశ మందిరంలో తెలంగాణ భాష సాంప్రతిక శాఖ, తెలుగు భాషా చైతన్య సమితి ఆధ్వర్యంలో ప్రముఖ కవి అక్కి నరసింహులు గౌడ్ రచించిన బాల రామాయణం పుస్తకావిష్కరణ మహోత్సవం జరిగింది తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షులు బడే సాబ్ నిర్వాహణలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఆవిష్కర్త ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ తెలుగు శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ మళ్లీ మరో రామాయణం వచ్చింది అలనాడు విశ్వనాథ సత్యనారాయణ మళ్ళీ రామాయణం ఎందుకు అని ప్రశ్న వేశారు ఇప్పటి తరానికి మళ్లీ మళ్లీ రామాయణంలోని సంస్కారాలు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని బాల రామాయణంలో మనకు అడుగడుగునా కనపడుతుంది రామాయణంలోని పాత్రలు విషయాలు నేటి నేటితరం అలవర్చుకోవాలి రాముని లాగా గుణగణాలు ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి ప్రతి పౌరుడు నే ర్చుకోవాలి రాముని లాగా న్యాయం, ధర్మం, నీతి ఉండాలని ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు మరో అతిథి సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ మాట్లాడుతూ రామాయణం నేటికీ తరానికి వచ్చే తరానికి రామాయణంలోని వస్తువు మారదు పూర్తిగా ఉంటుంది రాముని లాగా ఉండాలని వారు మాట్లాడారు మరో అతిథి గంట మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ కవి అక్కి నరసింహులు గౌడ్ బాల రామాయణం పంచపక్రియలో రాయడం చాలా ఆనందం వేమనలాగా అందరికీ అర్థమయ్యే భాషలో నేడు నరసింహులు కూడా బాలా రామాయణాన్ని పిల్లలకు అర్థమయ్యే భాషలో రాయడం చాలా సంతోషం వారికి అభినందనలు అని అన్నారు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు పంచపది సృష్టికర్త విటల్, కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ చంద్రమౌళి ప్రముఖ కవి విమర్శకులు, డాక్టర్ రాధాకుసుమ, డాక్టర్ కోగంటి ఉషారాణి, రమాదేవి బుక్కపట్నం, కట్ట శ్యామల, కేసు రాజు రాంప్రసాద్, ప్రకాష్ , పెద్ద సంఖ్యలో రచయితలు కవులు కళాకారులు పాల్గొని, కుటుంబ సభ్యులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని రచయితకు అభినందనలు తెలియజేశారు

## అంబేద్కర్ ఆశయాలతో సమాజ అభ్యున్నతి సాధ్యం - ఎమ్మెల్యే వేముల వీరేశం

**తాళ్లకుంటలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ వీరేశం...**




**కేతేపల్లి, జూన్ 13 (వార్త వేకువ):** కేతేపల్లి మండలం ఇప్పాలగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని తాళ్లకుంట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన రచించిన భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారత కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ విద్యను ఆయుధంగా చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, యువత అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్రంలో సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు... ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది...

## జాతీయ లోక్ అదాలత్ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**రామన్నపేట జూన్ 13 (వార్త వేకువ) :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట కోర్టు భారత జాతీయ న్యాయ సేవా సంస్థ (సల్సా), తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ (టి.ఎస్.ఎల్.ఎస్.ఎ) ఆదేశాల మేరకు, జూన్ 20వ తేదీన జాతీయ లోక్ అదాలత్కు యాదాద్రి భువాంగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ. రామన్నపేట అధ్వర్యంలో రామన్నపేట జూరిస్ట్రిక్షన్ పరిధిలో నిర్వహించనున్నట్లు సీనియర్ సివిల్ బడ్జి-కమ్-చైర్మన్, ముండల బీగల్ సర్వీసెస్ కమిటీ, రామన్నపేట నేత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రామన్నపేట జూరిసైక్షన్ పరిధిలోని న్యాయస్థానాలలో పెండింగ్లో ఉన్న రాజీకి అనుకూలమైన సివిల్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార దావాలు, బ్యాంకు రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ వివాదాలు, కార్మిక వివాదాలు, విద్యుత్ సంబంధిత వివాదాలు, అబాగే ఇతర ప్రీ-లిటిగేషన్, పెండింగ్ కేసులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కోసం రామన్నపేటలోని కోర్టు ప్రధాన జూనియర్ సివిల్ బర్ట్ ఎన్. శిరీష, అదనపు జూనియర్ సివిల్ బడ్జీ వి.రత్న కుమారి, ద్వితీయ శ్రేణి న్యాయ మేజిస్ట్రేట్ డి, సత్తయ్య రమ తమ న్యాయస్థానాల పరిధిలో రాజీకి అనుకూలమైన కేసులను గుర్తించి లోక్ అదాలతో పరిష్కారం కోసం చర్యలు చేపడుతున్నారని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి ఎటువంది కోర్టు ఫీడా వెల్లించాల్సిన అవసరం లేదని, ఇప్పటికే చెల్లించిన కోర్టు ఫీజు తిరిగి పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. బోక్ అదాలతో కుదిరిన రాజ్ ఆధారంగా వెలువడే ఆవార్డు తుది తీర్పుతో సమానమైనదని, దానిపై ఆర్పీలక్కు అవకాశం ఉండదని వివరించారు. కావున రామన్నపేట జూరిఫిక్షన్ పరిధిలోని ప్రజలు, కక్షిదారులు, న్యాయవాదులు, బ్యాంకు అధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులు, సంబంధిత వర్గాల వారు ఈ జాతీయ లోక్ లోక్ లు సద్వినియోగం చేసుకొని తమ వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని సీనియర్ సివిల్ బడ్జి-కమ్-చైర్మన్ జి. సబిత పిలుపునిచ్చారు.

## మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం

**నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి**



**ఆమనగల్ జూన్ 13 ( వార్త వేకువ):** మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురైన నేపథ్యంలో, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి రంగారెడ్డి జిల్లా ఆమనగల్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ, మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను రాజకీయంగా లక్ష్యంగా చేసుకుని ఇలాంటి చర్యలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. రాజ్యసభ ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, న్యాయం పాటించాల్సిన అవసరం ఉందన్నారు. నామినేషన్ పత్రాలను కరెక్ట్ గా నింపారని. అందులో కేసుల ప్రస్తావన లేదని క్యూస్షన్ అడగనప్పుడు ఆన్సర్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కోసం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్న ఆయన, ఈ అంశంపై పార్టీ అన్ని ప్రజాస్వామ్య, న్యాయపరమైన మార్గాలను పరిశీలిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలు, ఎరువుల కొరత, ధాన్యం కొనుగోళ్ల జాప్యం, మట్టి మాఫియా అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు




**కేతేపల్లి, జూన్ 13 (వార్త వేకువ) :** కేతేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతుల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదని, సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతు మూడు నెలలు కష్టపడి పంట పండిస్తే, దానిని విక్రయించేందుకు కూడా నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు ఎన్నడూ లేనంత ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందని విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, ఇతర రైతు సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం వైఫల్యం చెందిందని, ఎరువుల సరఫరాలో తీవ్ర కొరత నెలకొనడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నాణ్యమైన విత్తనాలు అందించడంలో ప్రభుత్వం విఫలమవడంతో రైతులు దళారులపై ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా లేక రైతాంగం తీవ్ర నష్టాలను ఎదుర్కొంటోందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఆత్మవిశ్వాసం దెబ్బతిందని ఆరోపించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం మానేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేయడానికే పరిమితమయ్యారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు పై విమర్శలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలతో కాలం గడుపుతోందని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు లభించిన భరోసా ప్రస్తుతం కనిపించడం లేదని పేర్కొన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో మట్టి మాఫియా అక్రమాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని, అధికార పార్టీ నాయకుల అండదండలతోనే ఈ అక్రమాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేదని, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే ఒత్తిళ్ల కారణంగానే అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. అక్రమ మైనింగ్, మట్టి తరలింపులపై వెంటనే ప్రత్యేక విచారణ చేపట్టాలని, రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా అధికారులు నిష్పక్షపాతంగా పనిచేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి, దళారుల దోపిడీ నుంచి రక్షించే చర్యలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని కోరారు. చివరగా, కాంగ్రెస్--బీజేపీ లోపాయికారి రాజకీయ ఒప్పందాలతో రాష్ట్ర పరిపాలనను గాలికొదిలేశారని, ప్రజలు త్వరలోనే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని చిరుమర్తి లింగయ్య హెచ్చరించారు.

## బూత్ స్థాయిలో కాంగ్రెస్ విజయానికి బీఎల్ఏ,లే కీలకం, సైనికుల పనిచేయాలి

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**




**భద్రాద్రి జిల్లా జూన్ 13 (వార్త వేకువ) :** మణుగూరు మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్‌లోని డీవీ ఫంక్షన్ హాల్,లో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల బి ఎల్ ఏ, శిక్షణా శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ షబ్బీర్ అలీ, డీసీసీ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ముఖ్య అతిథులుగా హాజరై బీఎల్ఏలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ, "ఢిల్లీలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న పోరాటం బూత్ స్థాయిలో విజయం సాధించినప్పుడే, సార్థకమవుతుంది. ప్రతి బీఎల్ఏ ఒక సైనికుడిలా పనిచేయాలి. ప్రతిపక్షాల కుట్రలు, దొంగ ఓట్లు,డబ్బు ప్రలోభాలను తిప్పికొట్టి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగరేయాలి"అని,పిలుపునిచ్చారు. అదేవిధంగా బీఎల్ఓలు, బీఎల్ఏల పాత్ర గురించి మాట్లాడుతూ, "ఓటరు జాబితా ప్రజా స్వామ్యానికి పునాది వంటిది. ఆ పునాదిని పటిష్టంగా ఉంచడంలో బీఎల్ఓలు, బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, దొంగ ఓట్లను గుర్తించడం, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడంలో వారు సమన్వయంతో పనిచేయాలి. బూత్ స్థాయిలో,అప్రమత్తతతో వ్యవహరించినప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది"అని, అన్నారు. డీసీసీ, జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ, "ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ ఐ ఆర్, ప్రక్రియ పూర్తయ్యే వరకు బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి. 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు వంటి అంశాలను ఫారం-6, 7, 8 ద్వారా వెంటనే పూర్తి చేయించాలి. బూత్ స్థాయిలో 100 శాతం పోలింగ్ జరిగేలా కృషి చేయాలి. పోలింగ్ రోజు ఏజెంట్ల చొరవే పార్టీ విజయాన్ని నిర్ణయిస్తుంది" అని సూచించారు. అదేవిధంగా బీఎల్ఓలు, బీఎల్ఏలు ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, కొత్త ఓటర్ల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో బూత్ స్థాయి సిబ్బంది నిర్వహించే బాధ్యతలు అత్యంత కీలకమైనవని ఆమె పేర్కొన్నారు. అనంతరం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, బూత్ లెవల్ ఏజెంట్లు కేవలం ఓటరు జాబితా పనులకే పరిమితం కాకుండా పార్టీకి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయడంలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పనిచేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులు, మహిళలు, యువత, నిరుపేద కుటుంబాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా లక్షలాది మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఈ పథకాల వల్ల లబ్ధి పొందిన ప్రతి కుటుంబాన్ని బీఎల్ఏలు, పార్టీ కార్యకర్తలు వ్యక్తిగతంగా కలవాలని, ప్రభుత్వం చేసిన మేలును వారికి వివరించాలని సూచించారు. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నాయని, వాటిని వాస్తవాలతో తిప్పికొట్టే బాధ్యత కూడా బూత్ స్థాయి నాయకులపైనే ఉందన్నారు. బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం ద్వారానే ఎన్నికల్లో విజయం సాధించగలమని పేర్కొంటూ, ప్రతి బీఎల్ఏ తన పరిధిలోని ప్రతి ఓటరును గుర్తించి వారితో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, యువతను ఓటరు జాబితాలో చేర్చడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. బీఎల్ఓలు, బీఎల్ఏల బాధ్యతలపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ప్రత్యేకంగా మాట్లాడుతూ, "ప్రతి ఓటు విలువైనది. ఒక అర్హుడైన ఓటరు పేరు జాబితాలో లేకపోయినా నష్టం, అనర్హుడైన వ్యక్తి పేరు జాబితాలో ఉన్నా నష్టమే. అందువల్ల బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించాలి. కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులు వంటి అంశాలను పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలి. ఎన్నికల వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసం పెంపొందించడంలో వారి పాత్ర అత్యంత కీలకమైనది" అని అన్నారు. అలాగే ప్రతి బూత్‌లో కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం కల్పించేందుకు కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని,అన్నారు. ప్రజలకు,ఎప్పటికప్పుడు, అందుబాటులో ఉంటూ సేవాభావంతో పనిచేసే కార్యకర్తలే పార్టీకి నిజమైన ఆస్తి అని పేర్కొన్నారు. పార్టీ బలం నాయకులతో కాదు,క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్తలతోనే పెరుగుతుందని, ప్రతి బీఎల్ఏ కాంగ్రెస్ పార్టీ విజయానికి సైనికుడిలా పనిచేయాలని, ఎమ్మెల్యే,పాయం, పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో పినపాక నియోజకవర్గంలోని ప్రతి బూత్‌లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ వచ్చేలా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, నియోజకవర్గ, వివిధ మండలాల అధ్యక్షులు,మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్,బాబు, వేములపల్లి రమేష్,పిరినాకి నవీన్, శివ సైదులు, ఊస అనిల్ కుమార్, బట్ట సత్యనారాయణ, బట్ట విజయ్ గాంధీ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆవుల రవి, తూము పెద్ద వీర రాఘవులు, సంపత్, కొండలరావు, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, బీఎల్ఏలు, బీఎల్ఓలు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెంగిచెర్ల శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో నూతన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొత్త కిషోర్ గౌడ్, కొత్త చందర్ గౌడ్**


**ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి కొత్త కిషోర్ గౌడ్.**




**మేడిపల్లి, జూన్ 13; (వార్త వేకువ) :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో నూతన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుర్రి శివశంకర్, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, వర్షకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా నూతన డ్రైనేజ్ పైప్ లైన్ పనులు ప్రారంభించామని, యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు సందీప్,కాలనీ అసోసియేషన్ సభ్యులు,డివిజన్ నాయకులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించిన తోటకూర వజ్రేష్ యాదవ్,సింగిరెడ్డి పద్మారెడ్డి.**



**మేడిపల్లి, జూన్ 13; (వార్త వేకువ) :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో దండు మరియమ్మకు 25000/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రష్ యాదవ్,మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి అందించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఆరోగ్య భద్రతను,ఆర్థిక భరోసాను కల్పించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని,పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందని ద్రాక్షగా మారిన నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఒక వరంలో మారిందని, అర్హులైన ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని ఉపయోగించుకోవాలని సింగిరెడ్డి పద్మా రెడ్డి సూచించారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందుకున్న దండు మరియమ్మ కుటుంబ సభ్యులు తోటకూర వజ్రేష్ యాదవ్ సింగిరెడ్డి పద్మా రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులను నత్తి మైసయ్య, పడుతం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా బొమ్మకంటి కిషోర్ కుమార్ ఎన్నిక





**చౌటుప్పల్,జూన్13 (వార్త వేకువ) :** చౌటుప్పల్ మండల పరిధి ఎల్లగిరి గ్రామంలోని రిక్కల సత్తిరెడ్డి గార్డెన్ లో శనివారం తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల ఉపసర్పంచుల ఫోరం కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మండల ఉపసర్పంచుల ఫోరం మండల కమిటీని అన్ని గ్రామాల ఉపసర్పంచుల సూచనలు,సలహాలతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. చౌటుప్పల్ మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా బొమ్మకంటి కిరణ్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మీసాల నరసింహ,ఉపాధ్యక్షులుగా జెల్ల పవన్ కుమార్,బాతరాజు ధనుంజయ్,పల్చం జయమ్మ,ప్రధాన కార్యదర్శిగా బోయ సదానందం,కార్యదర్శిగా శ్యామల చిరంజీవి,కార్యనిర్వహణ అధ్యక్షులుగా కందగట్ల సురేందర్ రెడ్డి,సహాయ కార్యదర్శులుగా నిమ్మల సత్యనారాయణ,ముద్దం రమేష్ యాదవ్,కోశాధికారిగా వలం దాసు మహేష్ గౌడ్,గౌరవ సలహాదారులుగా పిన్నింటి శ్రీనివాసరెడ్డి,ఉప్పునూతల నరసింహ,సుర్కంటి ప్రభాకర్ రెడ్డి,ఫకీరు శ్రీనివాస్ రెడ్డి,కమిటీ సభ్యులుగా బోయిని లింగస్వామి యాదవ్,గడ్డం సత్తయ్య,పెరుమాండ్ల లింగస్వామి,బక్కన్నగారి శ్రవణ్ కుమార్,సామిడి శ్రీనివాస్ రెడ్డి,సుర్కంటి అనుపు రెడ్డి,డి.రాజు,కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉప సర్పంచులు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి,స్థానిక సమస్యల పరిష్కారం,ఉప సర్పంచుల హక్కుల పరిరక్షణ కోసం బొమ్మకంటి కిషోర్ కుమార్ సమర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏకగ్రీవంగా తనను మండల అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల బొమ్మకంటి కిషోర్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేస్తూ,ఉప సర్పంచులందరినీ కలుపుకొని మండలంలోని గ్రామాల అభివృద్ధి,ఉప సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలువురు ఉప సర్పంచులు,ప్రజాప్రతినిధులు,నాయకులు హాజరై నూతన అధ్యక్షుడు బొమ్మకంటి కిషోర్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని-రమేష్ గౌడ్**



**చౌటుప్పల్,జూన్13 (వార్త వేకువ) :** భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున చౌటుప్పల్ మున్సిపల్ ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని విద్యుత్ స్తంభాలు,చెట్లు అకాల వర్షానికి కూలిపోయే ప్రమాదం ఉంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వార్డుల్లో విద్యుత్ స్తంభాలు,చెట్లు కూలిపోయినచో స్థానిక కౌన్సిలర్లుకు లేదా మున్సిపాలిటీ సిబ్బందికి,కమిషనర్ కు తెలియజేయాలని కోరారు. తప్పనిసరి అయితే తప్పా ఎవరూ ఇళ్ల నుంచి బయటకు వెళ్లొద్దని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని చైర్మన్ సూచించారు.

# యోగా భారతీయ సంస్కృతికి ప్రతీక

### శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగుపరచడం లో యోగా ది కీలకపాత్ర

### జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

**కర్నూలు :** యోగా భారతీయ సంస్కృతికి ప్రతీక అని, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర" కార్యక్రమంలో భాగంగా నగరంలోని ఇండోర్ స్టేడియం వద్ద నిర్వహిస్తున్న పర్యాటక యోగ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగా ద్వారా ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత పెరగడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవచ్చని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ శారీరక, మానసిక ఆరోగ్యాభివృద్ధి కోసం యోగాను స్వచ్ఛందంగా అలవాటు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. యోగాంధ్ర



కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలందరూ యోగాంధ్రలో నమోదు చేసుకుని జూన్ 21న నిర్వహించే మెగా యోగా కార్యక్రమంలో పాల్గొనాలని జాయింట్ కలెక్టర్ కోరారు. రోజుకు కనీసం 10 నిమిషాల పాటు ప్రాణాయామం చేసినా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, టూరిజం అధికారి లక్ష్మీ



నారాయణ, జిల్లా లేప్రసీ అధికారి డా.భాస్కర్ రాజు, డిఈఓ సుధాకర్, మెప్మా పిడి శ్రీనివాసులు, డిఎస్డిఓ భూపతి రావు, యోగంధ్ర ఆయుష్ జిల్లా నోడల్ అధికారి డా. అమర్నాథ్, ఆయుష్ మెడికల్ అధికారి చంద్రిక, సీనియర్ వైద్యులు డా. కే. వి.ఎన్ ప్రసాద్, రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి,జిల్లా యోగ సంఘం ప్రధాన కార్యదర్శి మునిస్వామి,నేషనల్ యోగ జడ్జి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కర్నూలు జిల్లాలో 16 వైద్య పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

### ఈ నెల 18న వాక్-ఇన్ ఇంటర్వ్యూలు..

### ఎంపికైన వారికి నెలకు రూ.1.10 లక్షల వరకు వేతనం

**కర్నూలు :** ఉమ్మడి కర్నూలు జిల్లాలోని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ పరిధిలో ఉన్న ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టుల భర్తీకి ఈ నెల 18న వాక్–ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ (డీసీహెచ్ఎస్) డాక్టర్ జఫ్రుల్లా తెలిపారు. కాంట్రాక్టు ప్రాతిపదికన సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ 10 పోస్టులు, సివిల్ అసిస్టెంట్ సర్జన్ (జనరల్) 6 పోస్టులను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. ఎంపికైన వారికి సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టుకు నెలకు రూ. 1.10 లక్షలు, సివిల్ అసిస్టెంట్ సర్జన్ (జనరల్) పోస్టుకు రూ. 61,960 వేతనం అందజేయనున్నట్లు తెలిపారు. అర్హతలు, దరఖాస్తు విధానం తదితర పూర్తి వివరాలను కర్నూలు, నంద్యాల జిల్లా అధికారిక వెబ్‌సైట్లలో తెలుసుకోవచ్చని డీసీహెచ్ఎస్ వెల్లడించారు.

## బేడ బుడగ జంగాల విద్యార్థిని విద్యార్థులకు న్యాయం చేయండి

**కర్నూలు :** బేడ బుడగ జంగాల విద్యార్థిని, విద్యార్థులకు న్యాయం చేయాలని కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల బేడ బుడగ జంగాల సంఘం అధ్యక్షుడు విభూది బాలు కోరాడు. భిక్షటన వృత్తిగా అత్యంత నిరుపేదలుగా వున్న బేడ బుడగ జంగాల కులస్థులు దేశవ్యాప్తంగా ఎస్సీ లు గా వున్నారని, కానీ ఆంధ్రప్రదేశ్లో జీవో 147 పెట్టి దశాబ్దాలుగా వేదుకుంటున్నా ఎస్సి కుల సర్టిఫికెట్ ఇవ్వకుండా చేస్తున్నారని కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బేడ



బుడగ జంగాల సమస్యలను అర్థం చేసుకొని ఎస్సీలకు అందే అన్ని అవకాశాలను బేడ బుడగ జంగాలకు అందించాలని అధికారులను ఆదేశించారని, అందువలన ఈ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు హాస్టలల్లో బేడ బుడగ జంగాలకు సీట్లను కేటాయించాలని, చదువుకునే అవకాశం కలిగించాలని అధికారులను విభూది బాలు విన్నవించుకున్నారు ఈ కార్యక్రమంలో విభూది బాలు, గణ మద్దిలేటి, సాలరంగడు, జంగాల మహేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత వైపు సమిష్టి అడుగులు

### జిల్లా కలెక్టర్, నగరపాలక ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ.సిరి

### ఆపరేషన్ క్లీన్ స్వీప్‌తో ప్రతి వార్డులో పరిశుభ్రత ముద్ర

**కర్నూలు :** కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలకు ప్రజల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్, నగరపాలక ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ.సిరి అన్నారు. స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' నాలుగో వారపు కార్యక్రమాలను శనివారం నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి ఆమె ప్రారంభించారు. ఓల్డ్ కల్లూరు కురువ వీధిలో ప్రజా మరుగుదొడ్ల శుభ్రత, ముజఫర్ నగర్‌లో గార్బేజ్ పాయింట్‌ను నర్సరీగా అభివృద్ధి చేసిన ప్రాంతంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వచ్ఛత అనేది కేవలం పారిశుద్ధ్య సిబ్బంది బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. తడి, పొడి, శానిటరీ, హానికర వ్యర్థాలను వేర్వేరుగా



అందించడం, చెత్తను రహదారులపై వేయకుండా పారిశుద్ధ్య సిబ్బందికి అప్పగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా స్వచ్ఛ నగర నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమిష్టి కృషితోనే ఆరోగ్యకరమైన, అభివృద్ధి చెందిన నగరాన్ని నిర్మించగలమన్నారు. గత నాలుగు వారాలుగా వివిధ అంశాలపై ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించి ప్రతి వార్డులో ఆపరేషన్ క్లీన్ స్వీప్ ముద్ర వేయడం జరిగిందన్నారు. నగర పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన, చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. గత నాలుగు వారాలుగా ప్రతి శనివారం ప్రత్యేక థీమ్‌తో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. రహదారులు, జంక్షన్లు, రెడ్–యెల్లో స్పాట్ల శుభ్రత, కాలువలు, డ్రైన్లు, వీధుల పరిశుభ్రత, వ్యర్థాల వర్గీకరణపై అవగాహన, మార్కెట్లు, వాణిజ్య ప్రాంతాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రస్తుతం ప్రజా మరుగుదొడ్ల పరిశుభ్రత, చెత్త పేరుకుపోయిన ప్రాంతాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నగర శుభ్రత కోసం ప్రభుత్వం, నగరపాలక సంస్థ, పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న కృషిని ప్రజలు గుర్తించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, డీఈఈలు పవన్ కుమార్ రెడ్డి, శ్రీనివాసన్, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, కుర్మయ్య, ఎంజల్ ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

# "ఒలంపిక్ డే రన్" ని జయప్రదం చేద్దాం




**కర్నూలు :** ఈనెల 18 నుంచి 28 వరకు నిర్వహించనున్న ఒలంపిక్ డే రన్ ఉత్సవాలను జయప్రదం చేద్దామని ప్రముఖ గ్యాస్ట్రో ఆస్ట్రాలజీ డాక్టర్ బి శంకర్ శర్మ పేర్కొన్నారు. శనివారం జిల్లా ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో జిల్లాలో గత 20 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న రాష్ట్రంలోని ఎక్కడ లేని విధంగా సంబరాలను నిర్వహించడం, అది జిల్లా ఒలంపిక్ సంఘానికి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి సంబరాల్లోని క్రీడాకారుల నైపుణ్య నత పడుతుందని అన్నారు. ఏపీ ఎస్పీ డిఎస్పి మహబూబ్ బాషా మాట్లాడుతూ ఈ సంబరాలలో పోలీస్ రెవెన్యూ జర్నలిస్ట్, అడ్వకేట్, పోటీలను నిర్వహించడం వారిని క్రీడారంగంలో బలోపేతం అవుతుందని సూచించారు. జిల్లా ఒలంపిక్ సంఘం ప్రతినిధులు, రామాంజనేయులు, సురేంద్ర మాట్లాడుతూ పోటీల విజయవంతం, సహకరించిన, క్రీడాంశముగా ప్రతినిధులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు, క్రీడాకారులకు, వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా సంఘుల ప్రతినిధులు, హర్షవర్ధన్ ,షేక్షావలి, జాఫర్ మున్నా, విజయకుమార్, చిన్న సుంకన్న, సురేంద్ర, పరశు రాం, చంద్రయ్య, శేషన్న, తదితరులు పాల్గొన్నారు.

# యువత జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలి

### యువతకు 5 సం"లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### జాబ్ మేళా లో పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రోసెసింగ్ శాఖ మంత్రి టి జి భరత్ గుప్త

**కర్నూలు :** ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళాలను యువత సద్వినియోగం చేసుకోవాలని తద్వారా అనుభవం సాధించి భవిష్యత్తు లో మంచి అభివృద్ధి సాధించాలని కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీ జాబ్ మేళా సమావేశంలో యువతను ఉద్దేశించి పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రోసెసింగ్ శాఖ మంత్రి టి జి భరత్ గుప్త పేర్కొన్నారు. శనివారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నైపుణ్యాల అభివృద్ధి విభాగం మరియు శిక్షణ సంస్థ కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీ సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన 4 వ మెగా జాబ్ మేళా ను పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రోసెసింగ్ శాఖ మంత్రి టి జి భరత్ గుప్త ప్రారంభించి యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...కర్నూలులో ఇప్పటివరకు మూడు మెగా జాబ్ మేళాలు నిర్వహించామని అందులో కేవలం 50 శాతం ఉద్యోగాలు మాత్రమే యువత సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. దీనికి కారణం యువతలో నైపుణ్యం లేకపోవడం లేదా ఉద్యోగం వచ్చిన చేరకుండా ఉండొచ్చని అన్నారు. ఈరోజు 19 కంపెనీలు దాదాపు 1500 ఉద్యోగాలు యువతకు ఇచ్చే ఉద్దేశంతో ఇక్కడకు వచ్చాయని ఇందులో మీ ప్రతిభను చూపెట్టి ఉద్యోగాలు సాధించాలని , వచ్చిన ఉద్యోగంలో వెంటనే చేరిపోయి కొన్ని సంవత్సరాలు పాటు పని చేసి అనుభవం గడించాలని ఆ తరువాత మీకు ఏ విధంగా అభివృద్ధి చెందాలో పూర్తి అవగాహన వస్తుందని కావున ఇప్పుడు ఉన్న అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని యువతను కోరారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో 5 సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు యువతకు అందించాలన్న దృఢ సంకల్పంతో పని చేస్తూ ఉన్నదని తెలిపారు. ప్రస్తుతం యువత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కూడా పోటీ పడవలసిన అవసరం ఏర్పడిందని తెలిపారు. యువత వారి వారి రంగాలలో నైపుణ్యం సాధించి ఉండడం చాలా అవసరమని మంత్రి పేర్కొన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్ ఇండస్ట్రియల్ హబ్ లో రిలయన్స్ , అగస్త్యా , గ్రీన్ హైడ్రోజన్ , సోలార్ , విండ్ పవర్ ఉత్పత్తి లాంటి చాలా పెద్ద కంపెనీలు పనులు మొదలుపెట్టాయని జయరాజ్ ఇస్పాత్ విస్తరణ జరుగుతూ ఉందని మరియు రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ఎం ఎస్ ఎం ఈ లు ఏర్పాటు చేస్తున్నామని వాటి ద్వారా ఉద్యోగాలు వస్తాయని అందుకు యువత ఆ కంపెనీలలో పనిచేయడానికి అవసరమైన అనుభవంతో సిద్ధంగా ఉండాలని కోరారు. ప్రస్తుతం దేశంలో ఏర్పాటు అవుతున్న క్రొత్త పరిశ్రమలలో 25 శాతం మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితో ఆంధ్రప్రదేశ్ లోనే ఏర్పాటు అవుతున్నాయని , త్వరలో 50 శాతం చేరుకునే దానికి కూడా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ విధంగా ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచే అవకాశం ఉందని తెలిపారు. అధికారుల కోరిక మేరకు యూనివర్సిటీ ప్రాంగణంలో మినరల్ వాటర్ ప్లాంట్ మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి విడతలవారీగా సహకరిస్తామని మంత్రి తెలియజేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్




వెంకట బసవరావు మాట్లాడుతూ... గత ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వారా ఏర్పాటు కాబడిన ఈ యూనివర్సిటీ ద్వారా మంచి విద్యను అందిస్తున్నామని మరియు పరిశోధనలకు సహకరిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంగణంలో 19 సంస్థల తో 4వ జాబ్ మేళాను దూర దృష్టిగల మంత్రి భరత్ గారు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపల్ నాగరాజు శెట్టి , డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఆనందరాజ కుమార్, రిజిస్ట్రార్ శ్రీనివాసులు యువత అభివృద్ధి చెందడానికి పలు సూచనలు తెలియజేశారు. అడ్మినిస్ట్రేటర్ అక్తర్ భాను , సమావేశము లో పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా ఫుట్బాల్ అండర్ 13 ఎంపిక పోటీలు



**కర్నూలు :** కర్నూలు జిల్లా అండర్ 13 సబ్ జూనియర్ ఫుట్బాల్ బాలబాలికులకు ఎంపిక పోటీలు, ఎంపిక పోటీలను ఫర్ మెన్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫుట్బాల్ కార్యదర్శి వై శ్రీనివాసులు తెలిపారు. శనివారం స్థానిక ఫర్ మెన్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచి తర్ఫీదు తీసుకొని రాష్ట్రస్థాయిలో కూడా చక్కటి ప్రతిభను కనబరిచి మన జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి క్యాంప్ ఫుట్బాల్ క్లబ్ కార్యదర్శి పాల్ విజయకుమార్, శిక్షకులు బ్రహ్మ కుమార్, విజయ్ ,మహేష్, హరీష్, జాన్ కార్యదర్శి నారాయణ ,ట్రెజరర్ మల్లికార్జున, మహేష్, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ శ్రీనివాసులు, బబ్లు, హనీఫ్, సీనియర్ మహిళ క్రీడాకారులు రాణి ,అంజలి, రేణుక ,లక్ష్మీ ,శ్రావణి, విమల, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం

### కౌన్సిల్ ఆఫ్ సివిల్ రైట్స్ అండ్ విజిలెన్స్ కార్యవర్గ సమావేశంలో తీర్మానం

**కర్నూలు :** కర్నూలు నగరంలో కౌన్సిల్ ఆఫ్ సివిల్ రైట్స్ అండ్ విజిలెన్స్ సంస్థ ముఖ్య కార్యవర్గ సమావేశం స్థానిక బుధవారపేటలోని కార్యాలయంలో విజయవంతంగా జరిగింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో రోగులపై జరుగుతున్న దోపిడీ, ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల జాప్యం, అవినీతి, లంచగొండితనం, విద్యాసంస్థల్లో అక్రమ రుసుముల వసూళ్లు, నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల నిర్వహణ, పాడుబడిన భవనాల్లో తరగతులు సాగించడం, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, పౌర హక్కులను కాలరాయడం, కుల అసమానతలు, రైతు సమస్యలు,



భూసమస్యలు, ఆలయాలలో పూజాదికాల పేరిట అడ్డగోలుగా భక్తుల దోపిడీ తదితర ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. సామాన్యులకు అన్యాయం జరిగితే తమ సంస్థ వారి పక్షాన నిలబడి చట్టపరంగా అండగా ఉంటుందని కమిటీ నాయకులు స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, పౌర, మానవ హక్కులతో పాటు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెంపొందించే చర్యలు చేపడతామని, అలాగే సంస్థను మరింత బలోపేతం చేసేందుకు త్వరలో విస్తృతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు కూడా చేపడతామని తెలిపారు. సమావేశంలో సంస్థ అధ్యక్షుడు దండు విద్యాసాగర్, కార్యదర్శి వై. కిషోర్ కుమార్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎస్.ఎమ్.డి. ఇస్మాయిల్, ఉపాధ్యక్షుడు సురేష్ కుమార్, కార్యవర్గ సభ్యురాలు మరియు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గొందిపల్ల మాలతి, బండి మోహన్ బాబు, జిల్లా ఆధ్యాత్మిక ప్రత్యేక కార్యకర్త శ్రీకాంత్ శర్మ పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు.

# జి జి హెచ్ లో స్టాఫ్ నర్సులకు బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన




**కర్నూలు :** జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్టాఫ్ నర్సులకు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బయోమెడికల్ వ్యర్థాల వర్గీకరణ మరియు వాటి సక్రమ నిర్వహణపై అధికారులు వివరించారు. పసుపు రంగు డబ్బాలో శరీర అవశేషాలు, రక్తంతో కలుషితమైన వ్యర్థాలు, ఎరుపు రంగు డబ్బాలో ప్లాస్టిక్ బయోమెడికల్ వ్యర్థాలు, తెలుపు రంగు డబ్బాలో సూదులు మరియు ఇతర పదునైన వస్తువులు, నీలం రంగు డబ్బాలో గాజు వ్యర్థాలను వేయాలని సూచించారు. అలాగే తెలుపు రంగు షార్ప్స్ కంటైనర్‌లో ఒక శాతం హైపోక్లోరైట్ ద్రావణం తప్పనిసరిగా ఉండేలా చూడాలని తెలిపారు.కాగా, ఇదివరకే శానిటేషన్ సిబ్బందికి బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా, తాజాగా స్టాఫ్ నర్సులకు కూడా ప్రత్యేక శిక్షణ అందించారు. విధులు నిర్వహించే సమయంలో ముఖం, ముక్కు, కళ్లను చేతులతో తాకరాదని, చేతులను శుభ్రంగా కడుక్కునే వరకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా, జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. బయోమెడికల్ వ్యర్థాల సక్రమ నిర్వహణ ద్వారా సంక్రమణ వ్యాధులను నివారించవచ్చని, వ్యక్తిగత భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని, ఆసుపత్రి పరిశుభ్రత పరిరక్షణలో ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీ.ఎస్.ఆర్.ఎం.ఓ డాక్టర్ పి. పద్మజ, డిప్యూటీ సీ.ఎస్.ఆర్.ఎం.ఓ డాక్టర్ వి. పద్మజ, అడ్మినిస్ట్రేషన్ అధికారి డాక్టర్ ఎం.వి. కిరణ్ కుమార్, గ్రేడ్–2 నర్సింగ్ సూపరింటెండెంట్ గౌరి, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్స్ టి. సంపత్, స్టాఫ్ నర్సులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కర్నూలు అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### డాక్టర్ తిరుపాల్ రెడ్డి



**కర్నూలు :** ఒకప్పటి రాష్ట్ర రాజధాని అయినా కర్నూలు జిల్లా అభివృద్ధికి నోచుకోవడం లేదని కర్నూలు కు చెందిన డాక్టర్.తిరుపాల్ రెడ్డి అన్నారు. శనివారం కర్నూలు లోని ఆదిత్య టెస్ట్ ట్యూబ్ సెంటర్లో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్.తిరుపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కర్నూలు వైజాగ్, అమరావతి, తిరుపతి తరహాలో కర్నూలు ను అభివృద్ధి చేయాలని కోరారు. రాయలసీమ ముఖద్వారం అయినా కర్నూలు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫోర్త్ పిల్లర్ సిటిగా అభివృద్ధి చెయాలన్నారు.ఐటీ రంగాన్ని కర్నూలు లో అభివృద్ధి చేస్తే యువత హైదరాబాద్,చెన్నై, బెంగళూరుకు వెళ్లకుండా కర్నూలులోనే ఉంటారన్నారు. ఎయిమ్స్ తరహా ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రం విడిపోయి 12 సంవత్సరాలు అయినా కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయలేదని ఆయన అన్నారు. కర్నూలులో పేరుకే రాయలసీమ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని అభివృద్ధి మాత్రం చేయడం లేదన్నారు.విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించే విధంగా ప్రతి స్కూల్లో మైదానాలు ఉండే విధంగా చూడాలన్నారు. కర్నూలు సిటీ అని పేరుపెట్టారు కాని ఇక్కడి నుంచి రైల్వే మార్గాలు చాలా తక్కువగా ఉందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కర్నూలు అభివృద్ధి కి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

# సాధన తోనే విజయాలు సాధ్యం

### ఒలంపిక్ డే రన్ ఉత్సవాల క్రీడా పోటీలు ప్రారంభం

**కర్నూలు :** క్రీడాకారులు నిత్య సాధన తోనే విజయాలు సాధించవచ్చు అని జిల్లా ఒలంపిక్ సంఘం కార్య నిర్వాహక అధ్యక్షుడు నాగరత్నమయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. శనివారం నగరంలోని త్రినాథ్ కిక్ బాక్సింగ్ అకాడమీలో



ఒలంపిక్ ఉత్సవాల్లో భాగంగా జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలను ముఖ్యఅతిథిగా హాజరై వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల 15 నుంచి 22 వరకు 25 క్రీడాంశాలలో విద్యార్థులకు అంతర్ పాఠశాలల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన విజేతలకు ఈనెల 23న జరిగే ఒలంపిక్ డే రన్ లో బహుమతులను అందజేస్తామని తెలిపారు. ఈ పోటీలలో సుమారు వందమందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్ శెట్టి, కార్యనిర్వాహక కార్యదర్శి సునీల్ కుమార్, ఒలంపిక్ సంఘం సభ్యులు డాక్టర్ రుద్ర రెడ్డి, రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి నరేంద్ర ఆచారి కిక్ బాక్సింగ్ శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# కేయూ భూములకు రక్షణ గోడ వచ్చేస్తోంది

**రూ.20 కోట్లతో ప్రహరీ నిర్మాణ పనులు షురూ**

**కాకతీయ వర్సిటీ భూముల సంరక్షణకు పాలక మండలి ముందడుగు**

**రెండు దశాబ్దాలుగా ఆక్రమణలకు గురవుతున్న కేయూ భూములు**

**ప్రతాప్ రెడ్డి చొరవతో లభించిన ఆమోదం**




కబ్జాలకు నిలయంగా, అక్రమార్కులకు వరంగా మారిన కాకతీయ విశ్వవిద్యాలయం భూముల రక్షణకు ఎట్టకేలకు తెరలేచింది. రెండు దశాబ్దాలకు పైగా హామీలకే పరిమితమైన ప్రహరీ గోడ నిర్మాణం ఇప్పుడు కార్యరూపం దాల్చుతోంది. రూ.వందల కోట్ల విలువైన కేయూ భూములను కాపాడేందుకు రూ.20 కోట్లతో 10 కిలోమీటర్ల మేర ప్రహరీ గోడ నిర్మాణానికి అధికారులు శ్రీకారం చుట్టారు. దీంతో సంవత్సరాలుగా కొనసాగుతున్న ఆక్రమణలకు అడ్డుకట్ట పడటంతో పాటు విశ్వవిద్యాలయ ఆస్తుల పరిరక్షణకు బలమైన భరోసా లభించనుంది.వరంగల్ నడిబొడ్డున అత్యంత విలువైన భూముల్లో ఆక్రమణలు పెరిగిపోయాయి. ఇప్పటి వరకు దాదాపు 50 ఎకరాల కేయూ భూములు కబ్జాకు గురయ్యాయి. వేలాది మంది విద్యార్థుల ఉన్నత విద్యకు కేంద్రంగా ఉన్న కేయూలో కబ్జాదారుల అరాచకాలు పెరిగి ఆస్తులను కాపాడటం పాలక మండలికి తలకు మించిన భారంగా మారింది. ఒకవైపు కబ్జాలు, ఇంకోవైపు కొన్ని సంస్థలకు భూమి కేటాయించడంతో ఏటికేడు భూములు కుంచించుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలో కేయూకు ప్రహరీ గోడ నిర్మించి భూములను కాపాడాలన్న డిమాండ్ పెరిగింది.గతంలో ఉపకులపతులుగా విధులు నిర్వహించిన వారందరూ ప్రహరీ నిర్మాణం తమ ప్రాధాన్యమని చెప్పినా, అవి ఆచరణకు నోచుకోలేదు. 2024లో కేయూ ఇన్‌ఛార్జి వీసీగా విధులు నిర్వర్తించిన ఐఏఎస్ అధికారి వాకాటి కరుణ గోడ నిర్మాణంపై మొగ్గు చూపారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు కూడా చేశారు. ఆ తర్వాత ఏమైందో కానీ ఇలా 25 ఏళ్లు గడిచినా ప్రహరీ గోడ నిర్మాణం మాత్రం కలగానే మిగిలింది.కాకతీయ యూనివర్సిటీ విలువైన భూములను రక్షించుకోవడం కోసం ప్రహరీ గోడ నిర్మించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భూములను కాపాడుకోవడానికి ప్రభుత్వం కాకతీయ వర్సిటీ మొత్తానికి ప్రహరీ గోడ నిర్మాణం చేస్తే బాగుంటుంది. ఇప్పటికే దాదాపు 50 ఎకరాల భూమి అన్యాక్రాంతం అయిపోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతలు. అదేవిధంగా వైస్ ఛాన్స్‌లర్ ప్రధానంగా దృష్టిపెట్టి నిర్ణయం తీసుకోవడం, స్థానిక ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ప్రభుత్వంతో మాట్లాడి నిధులు మంజూరు చేయించినందుకు ధన్యవాదాలు – శేషుకుమార్, కేయూ ప్రొఫెసర్.దాదాపు రెండు దశాబ్దాల తర్వాత కాకతీయ విశ్వవిద్యాలయంలో ప్రహరీ గోడ నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. ప్రస్తుత వీసీ ఆచార్య కర్నాటి ప్రతాప్ రెడ్డి ఆ దిశగా చర్యలకు శ్రీకారం చుట్టారు. 2024లో బాధ్యతలు చేపట్టిన వీసీ ప్రతాప్ రెడ్డి, అదే ఏడాది డిసెంబర్‌లో జరిగిన పాలక మండలిలో మరోసారి నిర్ణయం తీసుకున్నారు. 10 కి.మీ మేరకు గోడ నిర్మిచాలని, ఇందుకోసం రూ.20 కోట్లు కేటాయించారు. ప్రహరీ గోడ నిర్మాణంతో భూ కబ్జాలకు అడ్డుకట్ట పడుతుందని విద్యార్థులు చెబుతున్నారు. గోడను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికార యంత్రాంగం చొరవ చూపాలని కోరుతున్నారు.

# హైడ్రా కమిషనర్‌కు హైకోర్టు షాక్

**రూ.50 వేల జరిమానా**

**హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు రూ.50 వేల జరిమానా**

**కోర్టు ఉత్తర్వులను ధిక్కరించినందుకు హైకోర్టు ఆగ్రహం**

**యూసఫ్‌గూడ భూవివాదంలో యథాతథస్థితి ఉల్లంఘన**

**జరిమానా చెల్లించాకే కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం**



భూవివాదానికి సంబంధించిన కేసులో కోర్టు ఉత్తర్వులను ధిక్కరించినందుకు 'హైడ్రా' కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయనకు రూ.50 వేల జరిమానా విధిస్తూ జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ శుక్రవారం కీలక ఉత్తర్వులు జారీ చేశారు. కోర్టు ధిక్కరణ కింద ఈ చర్యలు తీసుకున్నారు.వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ మండలం, యూసఫ్‌గూడ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 45లో ఉన్న రెండెకరాల భూవివాదంపై మహ్మద్ షఫాహతుల్లా హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో న్యాయస్థానం యథాతథస్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని గతంలో ఆదేశాలు ఇచ్చింది. అయితే, ఈ ఆదేశాలను ఉల్లంఘించి అధికారులు ప్రహరీ గోడ కూల్చివేసి, కంచె ఏర్పాటు చేశారని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.ఈ పిటిషన్‌పై తాజాగా జరిగిన విచారణలో, కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి చివరి అవకాశం ఇచ్చినా 'హైడ్రా' స్పందించకపోవడంపై జస్టిస్ శ్రవణ్‌కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేటస్ కోను ఉల్లంఘించడాన్ని తప్పుబడుతూ కమిషనర్‌కు జరిమానా విధించారు. ఈ మొత్తాన్ని చీఫ్ జస్టిస్ రిలీఫ్ ఫండ్‌కు చెల్లించాలని, ఆ తర్వాతే కేసులో కౌంటర్ అఫిడవిట్‌ను స్వీకరించాలని రిజిస్ట్రీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# 60 స్పీడ్‌తో గాలి వాన బీభత్సం

**భాగ్యనగరం అతలాకుతలం**

**హైదరాబాద్ నగరంలో శుక్రవారం రాత్రి గాలివాన బీభత్సం**

**గాలివాన దెబ్బకు పలుచోట్ల నేలకొరిగిన చెట్లు, దెబ్బతిన్న విద్యుత్ లైన్లు**

**చార్మినార్ యునాని ఆస్పత్రి వద్ద నేలకూలిన 150 ఏళ్ల భారీ వృక్షం**



హైదరాబాద్ నగరంలో శుక్రవారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. రాత్రి 9 గంటలకు 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులకు భారీ వర్షం తోడైంది. గాలివాన దెబ్బకు పలు హోటళ్లు, కార్యాలయాల బోర్డులు ఎగిరిపడ్డాయి. అనేక చోట్ల చెట్లు నేలకొరిగాయి. గాలుల తీవ్రత కారణంగా విమానాల ల్యాండింగ్‌కు ఆటంకం ఏర్పడింది. దీంతో పలు విమానాలను దారి మళ్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు పలు ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు దెబ్బ తినడంతో సరఫరాకు అంతరాయం కలిగింది. ఖైరతాబాద్, సోమాజిగూడ, దిల్‌సుఖ్‌నగర్, అమీర్‌పేట్, యూసుఫ్‌గూడ, నిజాంపేట్, బషీర్‌బాగ్, కొండాపూర్, రాజేంద్రనగర్, గోల్కొండ, శివరాంపల్లి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.రోడ్లపై వరద: భారీ వర్షం కారణంగా ఎప్పటిలాగే లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. అత్తాపూర్‌లో పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వే కింద వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మైత్రివనం కూడలి వద్ద, పంజాగుట్టలో మెయిన్ రోడ్‌పై మోకాల్లోతున వరద నీరు ప్రవహించింది.చార్మినార్ యునాని హాస్పిటల్ వద్ద ఉన్న 150 సంవత్సరాల భారీ వృక్షం శుక్రవారం రాత్రి గాలివానకు కుప్పకూలింది. పక్కనే పార్క్ చేసి ఉన్న 10 ద్విచక్ర వాహనాలపై చెట్టు పడటంతో అవి ధ్వంసమయ్యాయి. సమాచారం అందుకున్న అనంతరం ఘటనా స్థలానికి ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులు, చార్మినార్, మొఘల్‌పురా పోలీస్ సిబ్బంది చేరుకుని వృక్షాన్ని తొలగించేందుకు ఏర్పాట్లు చేశారు. వృక్షం కూలినప్పుడు అక్కడ జనం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.ఇవాళ పలుచోట్ల వర్షం కురిసే అవకాశం : రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నేడూ వర్షాలు కురిసే అవకాశాలు ఉండగా, మరికొన్ని జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవడంతో పాటు వడగాలులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే తెలిపింది. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, మరో నేడో, రేపో రాష్ట్రమంతటా విస్తరిస్తాయని పేర్కొంది. దీనికితోడు బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం, అరేబియా సముద్రం నుంచి బంగాళాఖాతం వరకు ఒక ద్రోణి కొనసాగుతున్నట్లుగా వాతావరణ శాఖ తెలిపింది.తెలంగాణ రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒకవైపు నైరుతి రుతుపవనాలు విస్తరిస్తుండగా ఇంకోవైపు వడగాలులు భయపెడుతున్నాయి. 16 జిల్లాల పరిధిలోని 63 మండలాల్లో శుక్రవారం వడగాలులు వీచాయని వాతావరణశాఖ పేర్కొంది. రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలో 42.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయ్యిందని పేర్కొంది. మరో 22 జిల్లాల్లో 40.5–42.7 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిజామాబాద్, సిద్దిపేట, వికారాబాద్ జిల్లాల పరిధిలోని 3 మండలాల్లో తీవ్రమైన వడగాలులు నమోదయ్యాయి.నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 11 మండలాలు వడ గాలుల ప్రభావానికి లోనయ్యాయి. ఇదే క్రమంలో గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు పలు జిల్లాల్లో గాలలతో వర్షాలు కురిశాయి. నల్గొండ జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి. పెద్దవూర మండలం పులిచెర్లలో అత్యధికంగా 11.2 సెం.మీ వర్షపాతం నమోదయ్యింది. అడవి దేవులపల్లి మండలం ముల్కచర్ల 9.5, నాంపల్లి మండల కేంద్రంలో 8.2, త్రిపురారం మండలం మాటూరు 7.9, దామరచర్ల మండలం తిమ్మాపూర్ 6.5 సెం.మీ, ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లిలో 7.9 సెం.మీ నమోదయింది. శని, ఆదివారాల్లో ఉత్తర, దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ వెల్లడించింది. శుక్రవారం నాటికి నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోని సంగంప్రాంతం మేరకు విస్తరించాయి.

# తెలంగాణకు రెండు రోజుల వర్ష సూచన


**పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరిక**

**తెలంగాణలో నేడు, రేపు భారీ వర్షాలకు అవకాశం**

**నల్గొండలో రికార్డుస్థాయి వర్షపాతం.. హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలు**

**ఒకే సమయంలో వర్షాలు, తీవ్ర వడగాల్పులతో రాష్ట్రంలో విచిత్ర పరిస్థితి**

**అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు అధికారుల హెచ్చరిక**



తెలంగాణలో వాతావరణం విచిత్రంగా మారింది. ఒకవైపు నైరుతి రుతుపవనాల ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తుండగా, మరోవైపు తీవ్రమైన వడగాల్పులు, అధిక ఉష్ణోగ్రతలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రాబోయే రెండు రోజుల పాటు (శని, ఆదివారాలు) రాష్ట్రంలోని ఉత్తర, దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతుండటంతో రాబోయే 48 గంటలు అత్యంత కీలకమని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా నిజామాబాద్, జగిత్యాల, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపారు.గడిచిన 24 గంటల్లో నల్గొండ జిల్లావ్యాప్తంగా రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. జిల్లాలోని పెద్దవూర మండలం పులిచెర్లలో అత్యధికంగా 11.2 సెం.మీ.ల వర్షం కురవగా, పలు మండలాల్లో చెరువులను తలపించేలా నీరు చేరింది. మరోవైపు శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. చందానగర్, మియాపూర్, కేపీహెచ్‌బీ, అమీర్‌పేట, జూబ్లీహిల్స్, కోఠి వంటి అనేక ప్రాంతాల్లో ఈదురుగాలులతో కురిసిన వానకు ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. దీంతో కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జీహెచ్ఎంసీ డిజాస్టర్ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి.

**ఓవైపు భారీ వర్షాలు.. మరోవైపు భగ్గుమంటున్న ఎండలు!**

ఒకవైపు వర్షాలు ఊరటనిస్తున్నా, మరోవైపు ఎండల తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. శుక్రవారం రాష్ట్రంలోని 16 జిల్లాల పరిధిలోని 63 మండలాల్లో తీవ్రమైన వడగాల్పులు వీచాయి. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్‌లో రాష్ట్రంలోనే అత్యధికంగా 42.8 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. మరో 22 జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగానే కొనసాగాయి. రుతుపవనాల రాకతో వాతావరణం చల్లబడుతుందని ఆశించిన ప్రజలకు, ఒకేసారి వర్షాలు, వడగాల్పులు, ఉక్కపోత అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షం పడే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద నిలబడరాదని అధికారులు సూచించారు.

# ఏపీ లిక్కర్ రవాణా కుంభకోణం

**లగ్జరీ కారు, రోలెక్స్ వాచీలు స్వాధీనం**

**ప్రభుత్వ మాజీ ఐటీ సలహాదారు రాజశేఖర్ రెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ మాజీ ఎండీ అరెస్ట్**

**హైదరాబాద్‌లో సోదాలు, రూ.94.5 లక్షల విలువైన వాచీలు, నగదు స్వాధీనం**

**ప్రభుత్వానికి రూ.195 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు నిర్ధారణ**

**నిందితులకు ఈ నెల 25 వరకు జ్యుడీషియల్ కస్టడీ**




ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణానికి అనుబంధంగా జరిగిన మద్యం రవాణా టెండర్ల స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు హైదరాబాద్‌లోని ఐదు ప్రాంతాల్లో చేపట్టిన సోదాల్లో కీలక ఆధారాలు లభించాయి. గురువారం నిర్వహించిన ఈ దాడుల్లో ఒక లగ్జరీ కారుతో పాటు రూ. 94.5 లక్షల విలువైన ఖరీదైన గడియారాలు, లెక్కల్లో చూపని నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు ఈడీ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కేశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అలియాస్ రాజ్ కేశిరెడ్డి, దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి, విజయ నరసింహారెడ్డి, వల్లు సందీప్, కరుమూరి నాగేశ్వరరావు, కరుమూరి సునీల్ కుమార్‌లకు చెందిన ఐదు ప్రాంగణాల్లో మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పద జాయింట్ వెంచర్ ఒప్పందాలు, లెక్కల్లో చూపని నగదు లావాదేవీలకు సంబంధించిన పత్రాలు, ఆస్తుల డాక్యుమెంట్లు తదితర కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది.ఇప్పటివరకు జరిగిన దర్యాప్తు ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వ మాజీ ఐటీ సలహాదారు రాజ్ కేశిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ (ఏపీఎస్‌బీసీఎల్) మాజీ మేనేజింగ్ డైరెక్టర్ వాసుదేవ రెడ్డిని ఈడీ అరెస్టు చేసింది. వారిని ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టులో హాజరుపరచగా, జూన్ 25 వరకు న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఈ కుంభకోణానికి రాజ్ కేశిరెడ్డి ప్రధాన సూత్రధారిగా వ్యవహరించినట్లు ఈడీ గుర్తించింది. ప్రభుత్వంలో ఐటీ సలహాదారుగా ఉన్న సమయంలో తన రాజకీయ, పరిపాలనా ప్రభావాన్ని ఉపయోగించి, అప్పటి ఏపీఎస్‌బీసీఎల్ ఎండీ వాసుదేవ రెడ్డి, అతని సన్నిహితుడు తుకేకుల ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి మద్యం రవాణా టెండర్ల విధానాన్ని తమకు అనుకూలంగా మలచుకున్నారని ఆరోపించింది.ఈ కేసులో ఏపీ సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. అదనపు ప్రధాన కార్యదర్శి (విజిలెన్స్) ఫిర్యాదు మేరకు నమోదైన ఈ కేసులో ప్రభుత్వ ఖజానాకు రూ. 195.33 కోట్ల నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. మద్యం రవాణా టెండర్ నిబంధనలను ఉద్దేశపూర్వకంగా మార్చి, సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్ఎస్‌సీఎస్‌పీఎల్), అనంతరం ప్రసాద్ ట్రాన్స్‌పోర్ట్స్ సంస్థలకు అనుకూలంగా రూపొందించినట్లు ఈడీ గుర్తించింది. ఈ సంస్థలు కేవలం నామమాత్రంగానే పనిచేయగా, వాస్తవ ఆర్థిక, నిర్వహణ నియంత్రణ మాత్రం రాజ్ కేశిరెడ్డి, వాసుదేవ రెడ్డి అనుచరుల చేతుల్లోనే ఉన్నట్లు పేర్కొంది.డిపోల నుంచి రిటైల్ మద్యం దుకాణాలకు సరఫరా చేసే రవాణా వ్యవస్థను ఉపయోగించి అక్రమ లాభాలు ఆర్జించేందుకు ప్రత్యేక విధానాన్ని రూపొందించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. రాజ్ కేశిరెడ్డి, తుకేకుల ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డి, అంజని కుమార్‌లు వాసుదేవ రెడ్డి సహకారంతో సాధారణ మార్కెట్ రేట్ల కంటే అధిక ధరలకు రవాణా టెండర్లు పొందేలా వ్యవహరించి, నేరపూరిత ఆదాయాన్ని సృష్టించినట్లు ఈడీ ఆరోపించింది. టెండర్ ప్రక్రియలో పాల్గొని కాంట్రాక్టును దక్కించుకోవడానికి ఎస్ఎస్‌సీఎస్‌పీఎల్‌ను ముందస్తు సంస్థగా ఉపయోగించారని, అయితే రవాణా పనుల అసలు నిర్వహణ కిరణ్ కుమార్ రెడ్డి, అతని అనుచరుల చేతుల్లోనే ఉండేదని, వారంతా రాజ్ కేశిరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో పనిచేసినట్లు ఈడీ దర్యాప్తులో తేలిందని వెల్లడించింది.

# రాజధాని నిర్మాణ వ్యయాలపై జగన్‌కు మంత్రి నారాయణ ఘాటు కౌంటర్



అమరావతిలో నిర్మిస్తున్న హ్యాపీనెస్ హోమ్స్ నిర్మాణ వ్యయం కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుల కంటే తక్కువగా ఉందని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. శనివారం అమరావతిలో పర్యటించిన ఆయన కొండవీటి వాగు, పాలవాగుపై జరుగుతున్న వంతెన నిర్మాణ పనులను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. వైసీపీ అధినేత జగన్ అమరావతిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న మంత్రి... ఆయన వ్యాఖ్యలు కౌంటర్ ఇచ్చారు.గెజిటెడ్ అధికారుల నివాసాల టెండర్ రూ.1,003 కోట్లకు, చదరపు అడుగుకు రూ.3,684 చొప్పున కేటాయించబడిందని చెప్పారు. అలాగే కేంద్ర ప్రభుత్వ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ టెండర్ రూ.1,234 కోట్లకు, చదరపు అడుగుకు రూ.3,945 చొప్పున అమలవుతోందని వివరించారు.అమరావతి అభివృద్ధిలో భాగంగా సీఆర్డీఏ మొత్తం 69 వంతెనలను నిర్మిస్తోందని మంత్రి వెల్లడించారు. ఇందులో ప్రధాన వాగులపై 43 వంతెనలు, ల్యాండ్ పూలింగ్ స్కీమ్ లేఅవుట్లలో మరో 26 వంతెనలు ఉన్నాయని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు. వంతెనల సమీపంలో పేరుకుపోయిన మట్టి, తాత్కాలిక కట్టలు, ఇతర అడ్డంకులను వెంటనే తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కాలువల పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైతే అదనపు జేసీబీలను వినియోగించి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.వచ్చే ఏడాదిలోగా 69 వంతెనల్లో అధిక భాగం పూర్తవుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అమరావతి అభివృద్ధి పనులపై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని ప్రతిపక్ష నేతలకు సూచించిన ఆయన, ఆరోపణలు చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఫుట్‌బాల్ స్టార్ ని చేస్తానంటూ మైనర్‌పై కోచ్ మూడేళ్ల పాటు అత్యాచారం!



ఓవైపు దేశానికి ఎన్నో పతకాలు అందించిన క్రీడాకారులను తీర్చిదిద్దిన కోచ్ జస్పాల్ రాణా మృతిపట్ల క్రీడా ప్రపంచం నివాళులర్పిస్తోంది. మరోవైపు మైదానంలో ప్రతిభను వెలికితీయాల్సిన ఓ ఫుట్‌బాల్ కోచ్ మైనర్ క్రీడాకారిణిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన మహారాష్ట్రలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. ఫుట్‌బాల్‌లో ఉన్నత స్థాయికి తీసుకెళ్తానంటూ ఓ మైనర్‌ను నమ్మించి, మూడేళ్ల పాటు లైంగికంగా వేధించిన ప్రైవేట్ ఫుట్‌బాల్ కోచ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుణ్ని 36 ఏళ్ల అభిజిత్ మెండల్‌గా గుర్తించారు. మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలో ఈ ఘటన జరిగింది.పోలీసుల వివరాల ప్రకారం.. బాధిత బాలిక 2023లో వసాయిలోని అతడి ఫుట్‌బాల్ అకాడమీలో శిక్షణ కోసం చేరింది. ఈ క్రమంలో ఆమె దగ్గర నమ్మకం సంపాదించుకున్న కోచ్, ఫుట్‌బాల్‌లో పెద్ద అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చాడు. ఆ తర్వాత పలుమార్లు ఆమెపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాకుండా బాలికకు తెలియకుండా అభ్యంతరకర వీడియోలు, ఫొటోలు కూడా రికార్డు చేసినట్లు పోలీసులు తెలిపారు. కొంతకాలం తర్వాత వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేస్తానంటూ బెదిరిస్తూ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొంది.నిరంతర వేధింపులు, మానసిక ఒత్తిడిని తట్టుకోలేకపోయిన బాలిక చివరకు జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు వెల్లడించింది. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా ప్రాథమిక విచారణ చేపట్టిన పోలీసులు నిందితుణ్ని అదుపులోకి తీసుకున్నారు. అత్యాచారం, బెదిరింపులు, బాలల లైంగిక నేరాల నిరోధక చట్టం (పోక్సో)లోని పలు కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం అతణ్ని కస్టడీకి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# పేరులో పాకిస్తాన్ రుచిలో హిందూస్తాన్ కరాచీ హల్వా మన దేశంలో ఎలా అడుగు పెట్టిందో తెలుసా



భారతదేశంలో స్వీట్లకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ ప్రతి సంతోషకరమైన సందర్భంలోనూ స్వీట్లు తింటారు. పాకిస్తాన్, భారతదేశం మధ్య యుద్ధం లాంటి పరిస్థితి ఉన్న ఈ సమయంలో ఒక స్వీట్ చాలా వైరల్ అవుతోంది. ఈ స్వీట్ పేరు కరాచీ హల్వా. కరాచీ హల్వాకు భారతదేశంతో ఎలాంటి సంబంధం ఉందో తెలుసుకుందాం. భారతదేశంలో స్వీట్లకు ప్రత్యేక స్థానం ఉంది. రకరకాల స్వీట్స్ ఉన్నాయి. ఎటువంటి సందర్భంలోనైనా స్వీట్స్ కు ప్రత్యేక స్థానం ఉంది. కొంతమందికి ఆహారం తిన్న తర్వాత కూడా స్వీట్లు తినాలని కోరుకుంటారు. పండగలు, పెళ్ళిళ్ళు, ఫంక్షన్లు వాటి సందర్భాల్లో ఇళ్లలో స్వీట్లు తప్పనిసరి. మన దేశంలో ప్రతి రాష్ట్రం, ప్రతి నగరం దాని సొంత ప్రత్యేకమైన స్వీట్లను కలిగి ఉంది. ఈ స్వీట్స్ భిన్నమైన రుచితో పాటు వాటి వెనుక కొన్ని ఆసక్తికరమైన కథలు కూడా ఉన్నాయి. అలాంటి ఒక తీపి వంటకం కరాచీ హల్వా. ఆ పేరు వినగానే ప్రజల మనసులో మెదిలే మొదటి ప్రశ్న ఏమిటంటే.. ఈ స్వీట్ పాకిస్తాన్‌లోని కరాచీ నుంచి వచ్చిందా అని అవును.. ఈ స్వీట్ పాకిస్తాన్ నుంచి భారతదేశానికి వచ్చింది. కరాచీ హల్వా చరిత్ర ఎంత ఆసక్తికరంగా ఉంటుందో.. భారతదేశంతో దాని సంబంధం కూడా అంతే ప్రత్యేకమైనది. ఈ స్వీట్ రంగు రంగులుగా జెల్లీలా ఉంటుంది. అంతేకాదు ఇది చాలా రుచికరంగా ఉంటుంది. ఈ రోజు మనం కరాచీ హల్వా అంటే ఏమిటి? దాని చరిత్ర ఏమిటి? భారతదేశంతో దీని ప్రత్యేక సంబంధం ఏమిటి అనే విషయాలను తెలుసుకుందాం. దీనితో పాటు.. ఈ కరాచీ హల్వాకు సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు తెలిస్తే ఎవరైనా సరే 'వావ్' అని అంటారు.

### కరాచీ హల్వా అంటే ఏమిటి?

కరాచీ హల్వాను మొక్కజొన్న పిండి, చక్కెర, నెయ్యి, డ్రై ఫ్రూట్స్ తో తయారు చేస్తారు. దీని ఆకృతి జెల్లీ లా ఉంటుంది. ఇది ఎరుపు, పసుపు , ఆకుపచ్చ రంగులలో తయారవుతుంది. ఈ హల్వా జీవిత కాలం సుదీర్ఘం అని చెప్పవచ్చు. ఈ స్వీట్‌ను 6 నెలల వరకు కూడా నిల్వ చేసుకోవచ్చు.

**దక్షిణ భారత దేశంలోని ఈ హిల్స్ స్టేషన్స్ ను ఒక్కసారైనా చూడాల్సిందే**

భారతదేశంతో కరాచీ హల్వాకు ఎటువంటి సంబంధం అంటే కరాచీ హల్వా పాకిస్తాన్ సంప్రదాయ తీపి పదార్థం. అయితే భారతదేశంలో కూడా దీనికి ప్రముఖ స్థానం ఉంది. కరాచీ హల్వాను భారతదేశంలో బాంబే హల్వా అని పిలుస్తారు. దీని పేరు వెనుక ఒక ఆసక్తికరమైన కథ ఉంది. నిజానికి ఈ హల్వాను కరాచీ నగరానికి చెందిన ఆయ కా హల్వాయ్ కుటుంబం భారతదేశానికి తీసుకువచ్చింది. దీనిని నేడు చందు హల్వాయ్ కరాచీ హల్వా అని పిలుస్తారు. దేశ విభజన తర్వాత చందు హల్వాయ్ ఈ హల్వాను ముంబైలో అమ్మడం ప్రారంభించాడు. క్రమంగా ఈ స్వీట్ ముంబై ద్వారా దేశంలోని ఇతర రాష్ట్రాలకు వ్యాపించింది. నేడు స్వీట్ స్టాల్స్ లో హల్వా అమ్మకాలు సర్వ సాధారణం.

### కరాచీ హల్వా గురించి ఆసక్తికరమైన విషయాలు

పేరులో పాకిస్తాన్.. కానీ రుచిలో హిందూస్తాన్: ఈ మిఠాయికి కరాచీ పేరు పెట్టి ఉండవచ్చు, కానీ నేడు ఈ స్వీట్ భారతదేశంలోనే అధికంగా తయారు అవుతుంది. ఎక్కువ మంది దీనిని ఇష్టపడుతున్నారు. ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది: ఈ స్వీట్ కి మరింత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే దీనిని దాదాపు 6 నెలల పాటు నిల్వ చేసి తినవచ్చు. అందుకే ప్రయాణా సమయంలో దీన్ని తీసుకెళ్లడం చాలా సాధారణం. కార్న్‌ఫ్లోర్ మ్యాజిక్: హల్వాను సుజీ రవ్వ, శనగ పిండి లేదా గోధుమ పిండి, మైదా పిండితో తయారు చేస్తారు. అయితే ఈ కరాచీ హల్వా తయారీకి కార్న్‌ఫ్లోర్‌ను ఉపయోగిస్తారు. కరాచీ హల్వా ఆకృతి: కరాచీ హల్వా ఇతర హల్వాల కంటే చాలా భిన్నంగా ఉంటుంది. ఈ హల్వా ఆకృతి జెల్లీ లాంటిది. పారదర్శకంగా ఉంటుంది. అదే సమయంలో దీనిని చదరపు ఆకారంలో కట్ చేస్తారు.

# రోజూ ఉదయాన్నే గిన్నెడు దానిమ్మ గింజలు తింటే మీ ఆయుష్షు రెట్టింపు



ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో దానిమ్మ ముఖ్యమైనది. ఇది రక్త ప్రసరణకు, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ ఆరోగ్యకరమైన పండు మాత్రమే కాదు సమతుల్య ఆహారం కూడా. రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైన పండు. అందుకే దానిమ్మ అత్యంత.. దానిమ్మ ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తుంది. ఇది రక్త ప్రసరణకు, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ ఆరోగ్యకరమైన పండు మాత్రమే కాదు సమతుల్య ఆహారం కూడా. రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైన పండు. అందుకే దానిమ్మ అత్యంత ఆరోగ్యకరమైన, పోషకమైన పండ్లలో ఒకటిగా పరిగణిస్తారు. ప్రతిరోజూ గిన్నె దానిమ్మ విత్తనాలు తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చర్మ కాంతిని మెరుగుపరుస్తుంది. పేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. దీనిలోని ఫైబర్, పోషకాలు గుండె ఆరోగ్యం, వాపు, జీర్ణక్రియపై సానుకూల ప్రభావాలను చూపుతాయి. దానిమ్మపండు పేగులకు మంచి ఆహారం. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. జలుబు, ఇన్ఫెక్షన్లను దూరంగా ఉంచుతుంది. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల ఇది చర్మంపై ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగులకు ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ముఖ్యంగా దానిమ్మపండ్లలో ప్యూనికాలాజిన్లు, ఆంథోసైనిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్ నష్టం, ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి. దానిమ్మలోని పాలీఫెనాల్స్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. వాపును తగ్గిస్తాయి.కణాలను దెబ్బతినకుండా కాపాడుతాయి. దానిమ్మ రసం రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. దానిమ్మపండు కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడం, రక్తపోటును తగ్గించడం, ధమనుల్లో ఫలకం ఏర్పడకుండా నిరోధించడం ద్వారా గుండె ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. అందుకే ఆహారంలో విటమిన్లు సి, కె, పొటాషియం, డైటరీ ఫైబర్ వంటి ముఖ్యమైన పోషకాలను తీసుకోవడం చాలా అవసరం. రోజూ ఉదయం పూట గిన్నె దానిమ్మ విత్తనాలు తింటే.. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ మంచి జీర్ణక్రియకు దోహదం చేస్తుంది. ఇది మలబద్ధకానికి కూడా మంచి నివారణ.

# పరీక్షల్లో ఎప్పుడూ అమ్మాయిలే టాపర్స్‌గా ఎందుకు ఉంటారో తెలుసా? అసలు సీక్రెట్ ఇదే

ప్రశ్నపత్రం, పరీక్షకు కేటాయించిన సమయం అందరు విద్యార్థులకు ఒకేలా ఉన్నప్పటికీ, పరీక్ష ఫలితాల్లో అమ్మాయిలు.. అబ్బాయిల కంటే ఎందుకు ముందంజలో ఉంటున్నారనే సందేహం చాలా మందికి వచ్చే ఉంటుంది. అమ్మాయిలు పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి, ఫలితాల్లో అబ్బాయిల కంటే మెరుగ్గా రాణించడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పరీక్ష.. ఈ పేరు వినగానే విద్యార్థులకు ఆకలి, నిద్ర వెంటనే దూరమైపోతాయి. %యూాజ,ాఖజ% పరీక్షలు రాసిన చాలా మంది విద్యార్థుల అనుభవం ఇలాగే ఉంటుంది. ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ బాలికలు అత్యధికంగా ఉత్తీర్ణులయ్యారు. ఇందులో ఉత్తీర్ణత సాధించిన బాలుర శాతం కంటే బాలికల శాతం అధికంగా ఉంది.నిజానికి, ఈ ఒక్క ఏడాదే కాదు.. ప్రతి సంవత్సరం ఇలాగే అమ్మాయిలు మంచి ఫలితాలతో అబ్బాయిలను అధిగమించడం గమనార్హం. దీనిని బట్టి చూస్తుంటే.. అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువ ప్రిపేర్ అయి మెరుగైన మార్కులు సాధించడంలో విజయం సాధిస్తున్నారనేది కాదనలేని సత్యం. ప్రశ్నపత్రం, పరీక్షకు కేటాయించిన సమయం అందరు విద్యార్థులకు ఒకేలా ఉన్నప్పటికీ, పరీక్ష ఫలితాల్లో అమ్మాయిలు.. అబ్బాయిల కంటే ఎందుకు ముందంజలో ఉంటున్నారనే సందేహం చాలా మందికి వచ్చే ఉంటుంది. అమ్మాయిలు పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి, ఫలితాల్లో అబ్బాయిల కంటే మెరుగ్గా రాణించడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. అమ్మాయిలు అబ్బాయిల కంటే బాగా చదువుతారు. వారు ఎక్కువ సమయం చదువుకే కేటాయిస్తారు.





ముఖ్యంగా పరీక్షల సమయం సమీపిస్తున్న కొద్దీ వారి పూర్తి దృష్టి చదువుపైనే ఉంటుంది. అమ్మాయిలు తక్కువ మార్కులు వస్తే లేదా ఫెయిల్ అయితే ఇతరులు తమ గురించి ఏమనుకుంటారో అని ఆందోళన చెందుతారు. బాగా చదువుకుని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని ప్రతి అమ్మాయి కోరుకుంటుంది. అందుకే అమ్మాయిలు ఎంత కష్టం వచ్చినా కష్టపడి చదివి, మంచి మార్కులు తెచ్చుకుని పరీక్షల్లో రాణిస్తారు. మరోవైపు తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకూడదని అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువగా భావిస్తారట. స్కోరు తక్కువగా ఉంటే, తమ తల్లిదండ్రులు కూడా అందరూ అడిగే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఈ కారణాలన్నింటి వల్ల చదువులో అబ్బాయిల కంటే అమ్మాయిలే ముందుంటున్నారు. దీనిని బట్టి చూస్తే అమ్మాయిల ఆలోచన ధోరణి కారణంగానే వారు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించడానికి దోహదం చేస్తుందని చెప్పవచ్చు.

# వేసవి నుంచి ఉపశమనం కోసం దక్షిణ భారత దేశంలోని ఈ హిల్స్ స్టేషన్స్ బెస్ట్ ఎంపిక



దక్షిణ భారతదేశంలో వేసవిలో ఉష్ణోగ్రత గణనీయంగా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో ప్రజలు సెలవు దినాలలో ఎక్కడికైనా వెళ్ళాలనుకుంటారు. వేడి నుండి ఉపశమనం పొందడంతో పాటు మీ బడ్జెట్‌లోనే ప్రయాణించగల అనేక ప్రదేశాలు ఉన్నాయని మీకు తెలుసా. ఈ రోజు దక్షిణ భారతదేశంలోని 5 బడ్జెట్ ఫ్రెండ్లీ హిల్ స్టేషన్ల గురించి తెలుసుకుందాం వేసవి సెలవులు ప్రారంభం అయ్యాయి. దీంతో పిల్లలను విహారయాత్రకు తీసుకెళ్లడానికి ఇదే ఉత్తమ అవకాశమని తల్లిదండ్రులు భావిస్తారు. వేసవి కాలంలో ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించడానికి హిమాచల్, కాశ్మీర్ , ఉత్తరాఖండ్ వంటి ప్రదేశాలకు వెళతారు. ఈ ప్రదేశాలు పర్వతాలతో నిండి ప్రకృతికి దగ్గరగా ఉంటాయి. దీంతో ఇక్కడ వేడి, తేమ నుండి ఉపశమనం లభిస్తుంది, కొన్ని రోజులైనా ప్రశాంతంగా గడపవచ్చని అనుకుంటారు. అయితే దక్షిణ భారతదేశం లో కూడా వేసవి నుంచి ఉపశమనం అందించే అనేక ప్రదేశాలున్నాయి. వేసవిలో పర్యటించడానికి అనుకూలమైన 5 ఉత్తమ ప్రదేశాల గురించి తెలుసుకుందాం.. వేసవి సెలవులు ప్రారంభం అయ్యాయి. దీంతో పిల్లలను విహారయాత్రకు తీసుకెళ్లడానికి ఇదే ఉత్తమ అవకాశమని తల్లిదండ్రులు భావిస్తారు. వేసవి కాలంలో ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించడానికి హిమాచల్, కాశ్మీర్ , ఉత్తరాఖండ్ వంటి ప్రదేశాలకు వెళతారు. ఈ ప్రదేశాలు పర్వతాలతో నిండి ప్రకృతికి దగ్గరగా ఉంటాయి. దీంతో ఇక్కడ వేడి, తేమ నుండి ఉపశమనం లభిస్తుంది, కొన్ని రోజులైనా ప్రశాంతంగా గడపవచ్చని అనుకుంటారు. అయితే దక్షిణ భారతదేశం లో కూడా వేసవి నుంచి ఉపశమనం అందించే అనేక ప్రదేశాలున్నాయి. వేసవిలో పర్యటించడానికి అనుకూలమైన 5 ఉత్తమ ప్రదేశాల గురించి తెలుసుకుందాం..

1 / 6

మున్నార్: దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన హిల్ స్టేషన్. ఇది పచ్చదనంతో నిండి ఉంటుంది. అందంలో కాశ్మీర్‌ను కూడా మించిపోతుంది. ఇక్కడి తేయాకు తోటలే దీనికి నిజమైన గుర్తింపు. వేసవిలో ఇక్కడి వాతావరణం చల్లగా.. తాజాగా ఉంటుంది. మీరు వెళ్తే తేయాకు తోటలను సందర్శించడంతో పాటు, ఎరవికులం నేషనల్ పార్క్, మట్టుపెట్టి ఆనకట్ట, అట్టుకల్ జలపాతాలను కూడా అన్వేషించవచ్చు.

మున్నార్: దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన హిల్ స్టేషన్. ఇది పచ్చదనంతో నిండి ఉంటుంది. అందంలో కాశ్మీర్‌ను కూడా మించిపోతుంది. ఇక్కడి తేయాకు తోటలే దీనికి నిజమైన గుర్తింపు. వేసవిలో ఇక్కడి వాతావరణం చల్లగా.. తాజాగా ఉంటుంది. మీరు వెళ్తే తేయాకు తోటలను సందర్శించడంతో పాటు, ఎరవికులం నేషనల్ పార్క్, మట్టుపెట్టి ఆనకట్ట, అట్టుకల్ జలపాతాలను కూడా అన్వేషించవచ్చు.

2 / 6

ఊటీ : ఉదకమండలం అని హిల్ స్టేషన్ల రాణి అని కూడా పిలుస్తారు. ఈ హిల్ స్టేషన్ కూడా చాలా అందంగా.. ప్రశాంతంగా ఉంటుంది. ఇక్కడ వాతావరణం పచ్చదనం, ప్రశాంతతతో మనసుకు ఆహ్లాదాన్ని ఇస్తుంది. చాలా చక్కటి కలపతో చేసిన నివాసాలు డిఫరెంట్ అనుభవాన్ని ఇస్తాయి. వేసవిలో కూడా ఇక్కడ ఉష్ణోగ్రత చల్లగా ఉంటుంది. ఇక్కడ సందర్శించాల్సిన ప్రదేశాలు బొటానికల్ గార్డెన్, %ూ% సరస్సు, దొడ్డబెట్ట శిఖరం.

ఊటీ : ఉదకమండలం అని హిల్ స్టేషన్ల రాణి అని కూడా పిలుస్తారు. ఈ హిల్ స్టేషన్ కూడా చాలా అందంగా.. ప్రశాంతంగా ఉంటుంది. ఇక్కడ వాతావరణం పచ్చదనం, ప్రశాంతతతో మనసుకు ఆహ్లాదాన్ని ఇస్తుంది. చాలా చక్కటి కలపతో చేసిన నివాసాలు డిఫరెంట్ అనుభవాన్ని ఇస్తాయి. వేసవిలో కూడా ఇక్కడ ఉష్ణోగ్రత చల్లగా ఉంటుంది. ఇక్కడ సందర్శించాల్సిన ప్రదేశాలు బొటానికల్ గార్డెన్, %ూ% సరస్సు, దొడ్డబెట్ట శిఖరం.

3 / 6

కూర్గ్: ఇక్కడి పచ్చదనం, పర్వతాలు దీనిని స్వర్గంలా అందంగా కనిపించేలా చేస్తాయి. కూర్గ్‌ను స్కాట్లాండ్ ఆఫ్ ఇండియా అని కూడా పిలుస్తారు. ఇక్కడ కాఫీ తోటలను అన్వేషించవచ్చు. జలపాతాలను కూడా ఆస్వాదించవచ్చు. వేసవిలో సందర్శించడానికి , విశ్రాంతి తీసుకోవడానికి ఇది సరైన ప్రదేశం. ఇక్కడికి వెళ్తే ఖచ్చితంగా అబ్బి జలపాతం, దుబారే ఎలిఫెంట్ క్యాంప్, రాజా సీటు సందర్శించండి.

కూర్గ్: ఇక్కడి పచ్చదనం, పర్వతాలు దీనిని స్వర్గంలా అందంగా కనిపించేలా చేస్తాయి. కూర్గ్‌ను స్కాట్లాండ్ ఆఫ్ ఇండియా అని కూడా పిలుస్తారు. ఇక్కడ కాఫీ తోటలను అన్వేషించవచ్చు. జలపాతాలను కూడా ఆస్వాదించవచ్చు. వేసవిలో సందర్శించడానికి , విశ్రాంతి తీసుకోవడానికి ఇది సరైన ప్రదేశం. ఇక్కడికి వెళ్తే ఖచ్చితంగా అబ్బి జలపాతం, దుబారే ఎలిఫెంట్ క్యాంప్, రాజా సీటు సందర్శించండి.

4 / 6

పొన్ముడి: పొన్ముడి సౌత్‌లోని తక్కువ రద్దీ ఉండే హిల్ స్టేషన్. స్వచ్ఛమైన గాలిని , పచ్చదనాన్ని ఆస్వాదించగల ప్రదేశం. ఈ ప్రదేశం ట్రెక్కింగ్, వన్యప్రాణులు, ప్రశాంతమైన లోయలకు అనువైనది. ఇక్కడ గోల్డెన్ వ్యాలీ, మినీ జలపాతాలు చూడదగ్గవి.


పొన్ముడి: పొన్ముడి సౌత్‌లోని తక్కువ రద్దీ ఉండే హిల్ స్టేషన్. స్వచ్ఛమైన గాలిని , పచ్చదనాన్ని ఆస్వాదించగల ప్రదేశం. ఈ ప్రదేశం ట్రెక్కింగ్, వన్యప్రాణులు, ప్రశాంతమైన లోయలకు అనువైనది. ఇక్కడ గోల్డెన్ వ్యాలీ, మినీ జలపాతాలు చూడదగ్గవి.

5 / 6

కున్నూర్: ఇది చాలా ప్రశాంతంగా, తక్కువ రద్దీగా ఉండే హిల్ స్టేషన్. ప్రశాంతమైన క్షణాలు గడపాలనుకుంటే కున్నూర్ ఉత్తమమైనది. ఇక్కడ టీ తోటలు, లాంగ్ డ్రైవ్‌లు, సహజ సౌందర్యాన్ని ఆస్వాదించవచ్చు. ఇక్కడ కేసిమ్స్ పార్క్, డాల్ఫిన్స్ నోస్, లాంబ్స్ రాక్ సందర్శించదగినవి.

కున్నూర్: ఇది చాలా ప్రశాంతంగా, తక్కువ రద్దీగా ఉండే హిల్ స్టేషన్. ప్రశాంతమైన క్షణాలు గడపాలనుకుంటే కున్నూర్ ఉత్తమమైనది. ఇక్కడ టీ తోటలు, లాంగ్ డ్రైవ్‌లు, సహజ సౌందర్యాన్ని ఆస్వాదించవచ్చు. ఇక్కడ కేసిమ్స్ పార్క్, డాల్ఫిన్స్ నోస్, లాంబ్స్ రాక్ సందర్శించదగినవి.

# మీకూ రాత్రిళ్లు పదేపదే మెలకువ వస్తుందా ఈ అలవాటు ఎంత డేంజరో తెలుసా



ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. అంతే కాకుండా నిద్రలో విశ్రాంతి లేకపోవడం వల్ల.. మన ఆరోగ్యానికి రాత్రి నిద్ర చాలా ముఖ్యం. మంచి నిద్ర మనల్ని రోజంతా ఉత్సాహంగా ఉంచుతుంది. కానీ ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. అంతే కాకుండా నిద్రలో విశ్రాంతి లేకపోవడం కూడా ఒక సాధారణ సమస్యగా మారింది. ఇలాంటి కారణాల వల్ల శరీరానికి అవసరమైన నిద్ర లభించదు. ఇవన్నీ మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. రాత్రి సరిగ్గా నిద్రపోకపోవడానికి ఈ కింది అలవాట్లే కారణమని నిపుణులు అంటున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. మన శరీరానికి మంచి ఆహారం, వ్యాయామంతో పాటు, మంచి నిద్ర కూడా చాలా ముఖ్యం. సరైన నిద్ర కారణంగానే మంచి ఆరోగ్యం సాధ్యమవుతుంది. మన మెదడు సరిగ్గా పనిచేయడానికి నిద్ర కూడా అవసరం. మీరు సరిగ్గా నిద్రపోకపోతే అది మీ శరీరం, మనస్సుపై ప్రభావం చూపుతుంది. ఈ రకమైన అభ్యాసం అనేక రకాల వ్యాధులకు దారితీస్తుంది. వీటిలో గుండె జబ్బులు, ఊబకాయం, మధుమేహం, మూత్రపిండాల వ్యాధి, మెదడు సంబంధిత వ్యాధులు, అలాగే అల్జీమర్స్, చిత్తవైకల్యం, ఆందోళన, నిరాశ వంటి తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. వీటన్నింటినీ నివారించడానికి రాత్రిపూట నిద్రపోవడం చాలా అవసరం.

### సరిగ్గా నిద్రపోకపోవడానికి ప్రధాన కారణాలు

రాత్రిపూట సరిగ్గా నిద్రపోకపోవడానికి నాలుగు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటి కారణం టీవీ, మొబైల్ లేదా ల్యాప్‌టాప్ ఎక్కువగా చూడటం, రెండవది మొబైల్ వాడటం లేదా రాత్రి పొద్దుపోయే వరకు ల్యాప్‌టాప్‌లలో పనిచేయడం. మూడవది పడుకునే ముందు నీరు లేదా ఇతర ద్రవాలు తాగడం వల్ల కూడా నిద్రకు అంతరాయం కలుగుతుంది. ఈ రకమైన అలవాట్ల వల్ల, మీరు రాత్రిపూట తరచుగా మూత్ర విసర్జనకు వెళ్ళవలసి వస్తుంది. ఇలాంటి సదర్భంలో బాగా నిద్ర పట్టదు. అదనంగా రాత్రిపూట ఎక్కువగా తినడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. నాల్గవది శరీరంలో విటమిన్ డి లేకపోవడం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోకపోవడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. ఇంకా నిద్రలేమి, స్లీప్ అప్నియా, రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్ వంటి నిద్ర సంబంధిత పరిస్థితులు కూడా నిద్రలేమికి ముఖ్యమైన కారణాలు.

**ఇంటర్ పాఠ్యపుస్తకాలు మారుతున్నాయ్.. కొత్త సిలబస్ ఇదే!**

### రాత్రి బాగా నిద్రపోవాలంటే ఏం చేయాలి?

మీకు ఏవైనా నిద్ర సంబంధిత రుగ్మతలు ఉంటే కొన్ని విషయాలపై శ్రద్ధ వహించాలి. పడుకునే గంట ముందు మీ మొబైల్, ల్యాప్‌టాప్‌ను దూరంగా ఉంచాలి. రాత్రిపూట ఎక్కువగా తినడం మానుకోవాలి. పడుకునే ముందు నీరు లేదా ద్రవ ఆహారం తీసుకోవడం మానుకోవాలి. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, మేల్కొనే అలవాటును పొందడానికి ప్రయత్నించాలి. మీ దినచర్యలో వ్యాయామాన్ని చేర్చుకోవడం మర్చిపోకూడదు. సాయంత్రం 4 గంటల తర్వాత టీ, కాఫీలకు వీడ్కోలు చెప్పాలి. ఈ చిట్కాలను సరిగ్గా పాటిస్తే బాగా నిద్ర వస్తుంది.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

# ఈ టీ అందరికీ మంచిది కాదట ఎవరికి పడదో ఎందుకు తాగకూడదో ఇప్పుడే తెలుసుకోండి

పుల్లటి వాటితో పడని వాళ్లు జాగ్రత్తగా ఉండాలి. కొందరికి నిమ్మకాయ, పుల్లటి రుచులు పడవు. తిన్న వెంటనే చర్మం ఎర్రగా అవ్వడం, పొడిబారడం, ఊపిరి తీసుకోవడంలో కష్టం కలగడం లాంటివి జరగవచ్చు. ఇది అలెర్జీ అని గుర్తుపెట్టుకోవాలి. అలాంటి వాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఒంట్లో సమస్యలు ఎక్కువ అవుతాయి. ఎసిడిటీతో బాధపడుతున్నవారు.. పొట్టలో మంట ఎక్కువగా ఉండేవాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఆ మంట ఇంకా ఎక్కువయ్యే ఛాన్స్ ఉంది. దానివల్ల జిడ్డుగా అనిపించడం, బాగోలేనట్టు ఉండటం లాంటి ఇబ్బందులు ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు పొట్టలో మంటను పెంచుతుంది. పళ్లు బలహీనంగా ఉన్నవాళ్లు ఈ టీ తాగకూడదు. నిమ్మరసంలో ఉండే పులుపు నిమ్మకాయ టీలో కూడా ఉంటుంది. దాని ఎఫెక్ట్ నేరుగా పళ్ల మీద ఉండే పొర (ఎనామిల్) మీద పడుతుంది. దీనివల్ల పళ్లు బలహీనంగా అవ్వడం, తియ్యటివి, చల్లటివి తింటే నొప్పి రావడం లాంటి సమస్యలు వస్తాయి. ముందే పళ్లు బాగోలేకపోతే ఈ టీ తాగడం వల్ల ఈ సమస్యలు ఇంకా ఎక్కువయ్యే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవాళ్లు ఇది తాగితే మంచిది కాదు. నిమ్మకాయ టీలో ఉండే టైరమైన్ అనే పదార్థం కొందరికి మైగ్రేన్ తలనొప్పి వచ్చేలా చేస్తుంది. మైగ్రేన్ ఉన్నవాళ్లు ఇది తాగితే తలనొప్పి ఎక్కువ అవుతుంది. దానివల్ల రోజు చేసే పనుల్లో కూడా ఇబ్బంది వస్తుంది. పేగులో పుండ్లు (అల్సర్లు) ఉన్నవాళ్లు నిమ్మకాయ టీ తాగితే మంట, నొప్పి ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు ఆ పుండ్లను బాగా ఇబ్బంది పెడుతుంది. దీని వల్ల మరింత అసౌకర్యం కలగవచ్చు. కిడ్నీలో రాళ్లు ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. నిమ్మకాయ టీలో ఉండే ఆక్సలేట్ అనే పదార్థం కిడ్నీలో మళ్లీ రాళ్లు వచ్చేలా చేయొచ్చు. ఇప్పటికే రాళ్ల సమస్య ఉన్నవారికి ఇది తీవ్రమైన సమస్యలకూ దారితీయవచ్చు. వ్యర్థాల ఉత్పత్తి శరీరంలో పెరిగి అవి బయటికి వెళ్ళకుండా నిలిచిపోవచ్చు. గర్భిణీ స్త్రీలకు అంత మంచిది కాదు. గర్భంతో ఉన్నప్పుడు ఒంట్లో చాలా మార్పులు వస్తాయి. అప్పుడు కొన్ని తింటే బాగోదు. నిమ్మకాయ టీ అలాంటి వాటిలో ఒకటి. ఇది అజీర్ణం, కీళ్ల నొప్పులు, వాంతులు లాంటి సమస్యలు తెస్తుంది. అందుకే గర్భిణులు డాక్టర్ సలహా తీసుకోకుండా ఈ టీని తాగకూడదు. నిద్ర పట్టని వాళ్లకు ఇది అంత మంచిది కాదు.



నిమ్మకాయ టీ తాగిన తర్వాత నిద్ర సరిగ్గా రాకపోవచ్చు. దానిలో ఉండే కొన్ని పదార్థాలు నిద్రకు ఇబ్బంది కలిగిస్తాయి. ముఖ్యంగా రాత్రిపూట తాగితే మంచి నిద్ర రాదు. దీర్ఘకాలంగా చూస్తే ఇది మానసిక అలసటకు దారి తీస్తుంది. ఆరోగ్యం కోసం తాగే నిమ్మకాయ టీ కొన్నిసార్లు మంచిది కాదు. పైన చెప్పిన సమస్యలు ఉన్నవాళ్లు తప్పకుండా డాక్టర్ ను సంప్రదించి ఈ టీని తాగాలి.

# దూసుకెళ్లిన స్పేస్‌ఎక్స్ షేర్లు

**ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా అవతరించిన ఎలాన్ మస్క్**

**సరికొత్త రికార్డు సృష్టించిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్**

**ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా నిలిచిన ప్రపంచ కుబేరుడు**



ప్రముఖ దిగ్గజ వ్యాపారవేత్త, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డు సృష్టించారు. ఎలాన్ మస్క్ స్పేస్‌ఎక్స్ షేర్లు 23 శాతం ఎగబాకడంతో ఆయన ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా అవతరించారు. ఫోర్బ్స్ ప్రకారం మస్క్ నికర ఆస్తి విలువ ఇప్పుడు 1.1 ట్రిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. వాల్‌స్ట్రీట్ చరిత్రలోనే అతిపెద్ద ఐపీఓగా స్పేస్‌ఎక్స్ షేర్లు నిలవడంతో ఎలాన్ మస్క్ ఈ రికార్డును నెలకొల్పారు.సంస్థాగత, రిటైల్ పెట్టుబడిదారులు ఒక్కో షేరుకు 135 డాలర్ల ఐపీఓ ధర వద్ద 555.6 మిలియన్ల స్పేస్‌ఎక్స్ షేర్లను కొనుగోలు చేశారు. ఈ ఆఫరింగ్ ద్వారా సుమారు 75 బిలియన్ డాలర్లు సమకూరాయి. ఇది 2019లో సౌదీ అరామ్కో నెలకొల్పిన మునుపటి ఐపీఓ రికార్డును అధిగమించింది. అంతకుముందు దక్షిణ టెక్సాస్‌లోని స్పేస్‌ఎక్స్ కేంద్రమైన స్టార్‌బేస్ నుంచి జరిగిన ఒక లాంఛనప్రాయ నాస్‌డాక్ గంట మోగించే కార్యక్రమంలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ పాల్గొన్నారు. అక్కడే కంపెనీ షేర్లు 'ఫ్రాజాశ' అనే టిక్కర్ సింబల్ కింద ట్రేడింగ్ ప్రారంభించాయి. కాగా, స్పేస్‌ఎక్స్ గణనీయమైన నష్టాలను నివేదించినప్పటికీ, కంపెనీ విలువ విపరీతంగా పెరగడంతో మస్క్ ట్రిలియన్ డాలర్ల మార్కును దాటుతారని విశ్లేషకులు ముందుగానే అంచనా వేశారు.అంతరిక్షంలో ఉపగ్రహాలు, డేటా సెంటర్లను మోహరించడం, చివరికి అంగారక గ్రహంపై మానవ నివాసాన్ని ఏర్పాటు చేయడం వంటి తమ దీర్ఘకాలిక ప్రణాళికల కోసం నిధులు సమీకరించేందుకే స్పేస్‌ఎక్స్ పబ్లిక్‌గా మారుతోందని ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ చెప్పారు. మానవ జీవితాన్ని బహుళ గ్రహాలకు విస్తరించడమే స్పేస్‌ఎక్స్ లక్ష్యమని అన్నారు. కేవలం కొద్దిమంది వ్యోమగాములు మాత్రమే కాదు, అందర్నీ చంద్రుడిపైకి, అంగారక గ్రహంపైకి తీసుకెళ్లాలని స్పేస్‌ఎక్స్ కోరుకుంటోందని వెల్లడించారు.పది లక్షల మందితో అంగారక గ్రహ కాలనీని ఏర్పాటు చేయాలనే మస్క్ ప్రణాళికలతో పాటు, అంతరిక్షంలో నివాసాలు ఏర్పాటు, కక్ష్యలో తిరిగే డేటా సెంటర్లను ప్రారంభించడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ఆంత్రోపిక్, ఓపెన్‌ఏఐ వంటి కంపెనీలతో పోటీ పడటం వంటి లక్ష్యాలను స్పేస్‌ఎక్స్ పెట్టుకుంది. అయితే ఈ లక్ష్యాలను సాధించడానికి స్పేఎస్‌ఎక్స్‌కు గణనీయమైన నిధులు అవసరమవుతాయి. 2025వ సంవత్సరం ప్రారంభం నుంచి 2026 మార్చి 31 మధ్య కాలంలో స్పేస్‌ఎక్స్ 8.7 బిలియన్ డాలర్ల నష్టాలను చవిచూసింది.కాగా, శుక్రవారం స్పేస్‌ఎక్స్ షేరు 150 డాలర్ల వద్ద లిస్టయ్యింది. పబ్లిక్ ఇష్యూ ధర (135 డాలర్లు)తో పోలిస్తే ఇది 11శాతం అధికంగా ఉంది. దీంతో ఈ ఏరోస్పేస్ కంపెనీ విలువ 1.96 లక్షల కోట్ల డాలర్ల (రూ.186 లక్షల కోట్లకు పైగా)కు చేరుకుంది. ఈ కంపెనీ ఐపీఓలో భాగంగా 75 బిలియన్ డాలర్ల విలువైన షేర్లను అమ్మింది. సంస్థాగత మదుపర్లలో 70శాతం మంది ఈ ఐపీఓలో దీర్ఘకాలిక దృక్పథంతోనే పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది. స్పేస్‌ఎక్స్ ఐపీఓ తరువాత ప్రపంచంలోనే మొట్టమొదటి ట్రిలియనీర్‌గా ఎలాన్ మస్క్ అవతరించారు. చరిత్రలోనే అతిపెద్ద ఐపీఓలో ఈ సంస్థ 2 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువను సాధించింది. దీంతో ఎన్విడియా, ఆల్ఫాబెట్, యాపిల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్‌ల తర్వాత మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా యునైటెడ్ స్టేట్స్‌లో ఆరో అతిపెద్ద పబ్లిక్‌గా ట్రేడ్ అయ్యే కంపెనీగా స్పేస్‌ఎక్స్ నిలిచింది. కాగా, మస్క్ సంపదలో అధిక భాగం స్పేస్‌ఎక్స్, టెస్లాలోని అతని హోల్డింగ్స్, స్టాక్ ఆప్షన్‌తో ముడిపడి ఉంది.గూగుల్ సహ వ్యవస్థాపకులైన లారీ పేజ్, సెర్గే బ్రిన్, ఒరాకిల్ ఫౌండర్ లారీ ఎల్లిసన్, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌తో సహా ప్రపంచంలోని అత్యంత సంపన్నులలో చాలా మంది సంయుక్త సంపదను కూడా ఎలాన్ మస్క్ దాటేశారు. మస్క్ వ్యక్తిగత సంపద తైవాన్, ఐర్లాండ్, స్వీడన్, సింగపూర్, దక్షిణాఫ్రికాతో సహా పలు దేశాల స్థూల జాతీయోత్పత్తిని కూడా మించిపోయింది.

# హోమ్ లోన్ తీసుకున్నారా

**ఈ 'సీక్రెట్ ట్రిక్'తో రూ.లక్షల వడ్డీ ఆదా!**


**సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు హోమ్ లోన్ సదుపాయం**

**అయితే వడ్డీ భారాన్ని తగ్గించుకునేందుకు ఈ ట్రిక్ పనికొస్తుందంటున్న నిపుణులు!**




సొంత ఇల్లు ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. చిన్నదో, పెద్దదో రెండు గదుల ఉన్నా చాలని అనుకునేవారు చాలా మందే ఉంటారు. అందుకే ప్రస్తుత రోజుల్లో సొంతింటి కలను నిజం చేసుకునేందుకు మెజార్టీ పీపుల్ హోమ్ లోన్స్ తీసుకుంటున్నారు. అయితే ఇది లాంగ్‌టర్మ్ రుణం కావడం వల్ల అసలు కన్నా వడ్డీ రూపంలోనే భారీ మొత్తాన్ని చెల్లించాల్సి వస్తుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలోనే వడ్డీ భారాన్ని తగ్గించుకునేందుకు ఈ సీక్రెట్ ట్రిక్ పనికొస్తుందని చెబుతున్నారు. దీని వల్ల రూ.లక్షల వడ్డీని ఆదా చేయొచ్చంటున్నారు. అలాగే రుణ కాలపరిమితినీ తగ్గించుకోవచ్చంటున్నారు. మరి ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.గృహ రుణాలు భారీ వడ్డీ భారాన్ని మిగులుస్తాయి అనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు నిపుణులు. ఉదాహరణకు ప్రస్తుత హోమ్‌లోన్‌పై వడ్డీ రేటును 8.5 శాతంగా పరిగణనలోకి తీసుకొని, 20 సంవత్సరాల కాల వ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుంటే.. ఆ లోన్‌కు చెల్లించే మొత్తం వడ్డీ సుమారు రూ.54.13 లక్షలు అవుతుందంటున్నారు. అంటే, రూ.50 లక్షల రుణం పూర్తిగా తీరేసరికి మొత్తంగా రూ.1.04 కోట్లను బ్యాంకుకు చెల్లించాల్సి వస్తుందన్నమాట. రుణ చెల్లింపుల ప్రారంభ సంవత్సరాల్లో కట్టే ఈఎంఐలో ఎక్కువ భాగం అసలు కన్నా వడ్డీ చెల్లింపులకే వెళుతుందని చెబుతున్నారు. అంటే అసలు తగ్గే కొద్దీ, దానిపై పడే వడ్డీ క్రమంగా తగ్గుతూ వస్తుందంటున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈఎంఐ స్వల్పంగా పెంచినా, అది నేరుగా అసలు మొత్తాన్ని వేగంగా తగ్గిస్తుందంటున్నారు.మరో ఉదాహరణలో.. 8.5 శాతం వడ్డీ రేటుతో 240 నెలల కాలపరిమితికి రూ.75 లక్షల ఇంటి రుణం తీసుకున్నారనుకుంటే ఈ లోన్‌పై నెలవారీ ఈఎంఐ సుమారు రూ.64,600గా ఉంటుందని చెబుతున్నారు. ఇలా 240 నెలలపాటు క్రమం తప్పకుండా చెల్లిస్తే, మొత్తం రూ.1కోటి 55 లక్షల పైనే ఉంటుంది. ఇందులో అసలు రూ.75 లక్షలు పోగా, మిగిలిన రూ.80లక్షలు కేవలం వడ్డీ రూపంలోనే చెల్లిస్తున్నట్లు లెక్క అని చెబుతున్నారు.ఈ క్రమంలోనే హోమ్ లోన్‌పై వడ్డీ భారాన్ని తగ్గించేందుకు ఓ ట్రిక్ సూచిస్తున్నారు నిపుణులు. గృహ రుణం ఈఎంఐని వెయ్యి రూపాయలు అదనంగా పెంచి, ప్రతి నెలా రూ.65,600 చెల్లిస్తే రుణ కాలపరిమితి దాదాపు 9 నెలలు తగ్గిపోతుందని అంటున్నారు. అంటే 240 నెలలు కాకుండా కేవలం 231 నెలల్లోనే లోన్ పూర్తిగా తీరిపోతుందని అంటున్నారు. ఈ కొత్త ఈఎంఐ ద్వారా మీరు చెల్లించే మొత్తం రూ.కోటి 51 లక్షలు అవుతుంది. అంటే వడ్డీ రూ.76 లక్షలకు చేరుకుంటుంది. మామూలు దానితో పోలిస్తే ఇలా కేవలం రూ.1,000 అదనంగా చెల్లించడం వల్ల, మొత్తం రుణ కాల వ్యవధిలో దాదాపు రూ.మూడున్నర లక్షల వడ్డీ ఆదా అవుతుందని అంటున్నారు.ఈఎంఐ మొత్తాన్ని పెంచడం లేదా ముందస్తు చెల్లింపుల వల్ల కలిగే ప్రధాన ప్రయోజనం వడ్డీ భారాన్ని తగ్గించుకోవడమే అంటున్నారు నిపుణులు. అంటే గృహ రుణ చెల్లింపుల ప్రారంభ దశలోనే ఈఎంఐలో వడ్డీ భాగం అత్యధికంగా ఉంటుంది. కాబట్టి, వీలైనంత త్వరగా అంటే, రుణం తీసుకున్న తక్కువ సమయంలోనే ముందస్తు చెల్లింపులు లేదా ఈఎంఐ మొత్తాన్ని పెంచడం ప్రారంభించాలని.. అప్పుడే వడ్డీ ఆదా అవుతుందంటున్నారు. ఒకవేళ ఈఎంఐ చెల్లించడం స్టార్ట్ చేసినా కొన్ని నెలల తర్వాత లేదా చివరి దశలో ఈ ముందస్తు చెల్లింపులు చేస్తే, వడ్డీ ఆదా పరంగా తక్కువ ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు. కాబట్టి, ఆర్థిక పరిస్థితి ప్రకారం ఈఎంఐకి ప్రతి నెలా రూ.1,000 అదనంగా కలిపి చెల్లించడం ప్రారంభిస్తే భవిష్యత్తులో రూ.లక్షల వడ్డీ భారం తగ్గించుకోవచ్చంటున్నారు. అయితే ఇక్కడ కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే కాకుండా మీ పరిస్థితికి తగినట్లుగా ఎంతో కొంత మొత్తాన్ని పెంచుకోవచ్చని సూచిస్తున్నారు. ఇలా ఈఎంఐ మొత్తాన్ని పెంచాలనుకుంటే బ్యాంకులను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

# కొత్తగా జాబ్‌లో చేరారా మీ ఆర్థిక ప్రణాళికలో ఈ పొరపాట్లు చేయకండి!



చదువు పూర్తైన తర్వాత ప్రతి ఒక్కరూ ఏదో ఒక ఉద్యోగంలో చేరి డబ్బు సంపాదించడం స్టార్ట్ చేస్తుంటారు. అయితే, సొంతంగా సంపాదించడం ప్రారంభించినప్పటి నుంచి ఎన్నో అనుకుంటారు. ఇంట్లో డబ్బులివ్వాలి, ఇష్టమైనవి కొనుక్కోవాలి అంటూ రకరకాల ప్రణాళికలు రచించుకుంటారు. ఇదే క్రమంలో ఉద్యోగంలో చేరిన యువ మదుపరులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆర్థిక ప్రణాళికలు రచించుకుంటారు. కానీ, తమకు తెలియకుండానే చేసే కొన్ని పొరపాట్లు దీర్ఘకాలిక ఆర్థిక ప్రగతికి అడ్డుకట్టగా మారుతాయి. అలా జరగకుండా ఉండాలంటే కొత్తగా ఉద్యోగంలో చేరినప్పటి నుంచే ఆర్థిక పరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు. అప్పుడే యువత తమ దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను ఈజీగా చేరుకోవడానికి అవకాశం ఉంటుందంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు చూద్దాం.ముప్పై సంవత్సరాల వయసులో చాలామంది ఎదుర్కొనే ఆర్థిక చిక్కులకు కేవలం మార్కెట్ పతనం లేదా కెరియర్‌లో నిలదొక్కుకోలేకపోవడమే కారణం కాదు అంటున్నారు నిపుణులు. మీరు డైలీ చేసే చిన్న చిన్న అనవసర ఖర్చులు, వ్యక్తిగత ఆర్థిక నిర్వహణలో ఉండే లోపాలు కూడా ఇందుకు దారి తీస్తున్నాయంటున్నారు. ఉద్యోగంలో చేరిన కొత్తలో చేసుకున్న అలవాట్లకు అయ్యే ఖర్చు, దీర్ఘకాలిక చక్రవడ్డీ వల్ల కలిగే బెనిఫిట్స్‌కు మధ్య ఉన్న వాస్తవ అంతరాన్ని చాలా మంది సరిగ్గా అంచనా వేయలేకపోతారు.ముఖ్యంగా సంపాదన పెరిగినప్పుడు అందుకు తగ్గట్లుగా ఖరీదైన విలాసాలకు డబ్బు ఖర్చు చేస్తుంటారు చాలా మంది. దాంతో పెట్టుబడి పెట్టగలిగే మిగులు మొత్తం నేరుగా తగ్గిపోతుంది. ఈ ఖర్చులు తాత్కాలికంగా మానసిక ఆనందాన్ని ఇచ్చినా, దీనివల్ల మంత్లీ మంత్లీ తప్పనిసరిగా పే చేయాల్సిన ఖర్చులు బాగా పెరిగిపోయి ఫ్యామిలీ ఆర్థిక స్థితి గందరగోళంలో పడుతుందని చెబుతున్నారు నిపుణులు.సమాజంలో ఒక హోదా కోసం తరచూగా చేసే చిన్న చిన్న అప్‌గ్రేడ్‌లు, క్రమం తప్పకుండా నెలవారీ ఖర్చులుగా మారిపోయినప్పుడు.. ఫ్యూచర్‌లో వచ్చే మంచి మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకునే సామర్థ్యం తగ్గిపోయే ఛాన్స్ ఉంటుందంటున్నారు. కాబట్టి, నిజమైన సంపద సృష్టి జరగాలంటే, పెరుగుతున్న ఆదాయానికి, మన ఖర్చుల సరళికి మధ్య స్పష్టమైన విభజన ఉండాలని సూచిస్తున్నారు. కానీ, చాలామంది జాబ్ వచ్చిన కొత్తలో ఈ ప్రాథమిక ఆర్థిక క్రమశిక్షణను విస్మరిస్తుంటారని గుర్తు చేస్తున్నారు.సంపద సృష్టిని, పెట్టుబడులను ఫ్యూచర్ కోసం వాయిదా వేయడం అనేది, మనం సాధించాల్సిన ఆర్థిక స్వేచ్ఛపై పడే శాశ్వత పన్నులాంటిదని చెబుతున్నారు నిపుణులు. చక్రవడ్డీ కాలంతోపాటు అపారంగా పెరుగుతుందని గమనించాలి. అందుకే, 20 ఏళ్ల వయసులో మీరు పెట్టే చిన్న ఇన్వెస్ట్‌మెంట్, పది సంవత్సరాల తర్వాత పెద్ద మొత్తాల కంటే మంచి రాబడినిస్తుందని చెబుతున్నారు.మార్కెట్లో ఒడుదొడుకులు కామన్. అయినప్పటికీ, యువ మదుపరులకు ఎదురయ్యే ప్రధాన ప్రమాదం పెట్టుబడికి తగిన టైమ్‌ను కోల్పోవడం. మార్కెట్ బాగా పనిచేసే వరకూ లేదా వ్యక్తిగతంగా ఆర్థిక స్థిరత్వం వచ్చేదాకా వెయిట్ చేద్దామనుకునే వారు, సంపదను కూడబెట్టే ముఖ్యమైన స్టేజ్‌ను కోల్పోతారు.వాటిని ఎంచుకోవడం వల్ల ఆశించిన ఫలితం నెరవేరకపోవచ్చు. ఎప్పుడూ సరైన ఆర్థిక ప్రణాళికలో తగిన విలువ ఉన్న టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ఉండేలా చూసుకోవాలి. మిగిలిన మొత్తాన్ని తక్కువ ఖర్చుతో ఉండే, పారదర్శకమైన స్కీమ్స్‌లో సేవ్ చేయడం మంచిదంటున్నారు.మార్కెట్ గరిష్ఠ స్థాయిలో ఉన్నప్పుడు అధిక నష్టభయం ఉన్న స్కీమ్స్‌లో పెట్టుబడి పెట్టి, తగ్గగానే నష్టపోయాం అని ఆలోచిస్తే, ఇన్వెస్ట్‌మెంట్స్‌పై కనీస అవగాహన లేదని అర్థమవుతుంది. అందుకే, బలమైన ఆర్థిక పునాది కోసం, స్వల్పకాలిక హెచ్చుతగ్గులకు అతీతంగా ఉండేలా పెట్టుబడుల కేటాయింపు ఉండేలా ఫైనాన్షియల్ ప్లాన్‌ను రచించుకోవాలని చెబుతున్నారు నిపుణులు.ఎప్పుడు ఇన్వెస్ట్ చేయాలి, ఎప్పుడు ఉపసంహరించుకోవాలనే దానిపై ఒక నిర్దిష్టమైన ప్లాన్ లేకపోతే, పెట్టుబడిదారులు మార్కెట్ హెచ్చుతగ్గుల వల్ల మానసిక ఒత్తిడి ఎదుర్కోవాల్సి వస్తుందంటున్నారు. దీనివల్ల ముఖ్యమైన సమయాల్లో దీర్ఘకాలిక వ్యూహాలను వదిలిపెట్టాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు. అందుకే, కచ్చితమైన ప్రణాళికలను అమలు చేస్తేనే భవిష్యత్తులో ఆర్థిక స్వేచ్ఛను సాధించడానికి వీలుంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

# క్రెడిట్ కార్డుతో "క్యాష్" విత్‌డ్రా!

**ఏ బ్యాంక్ ఎంత ఛార్జ్ చేస్తుందో పూర్తి సమాచారం కావాలా**

**క్రెడిట్ కార్డు నుంచి అమౌంట్ విత్‌డ్రా**

**బ్యాంకులు విధించే ఈ ఛార్జీల గురించి తెలుసుకోవాల్సిందే!**



ప్రస్తుతం క్రెడిట్ కార్డుల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. బ్యాంకులు కూడా సులువుగానే కార్డులను జారీ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఒక్కొక్కరు రెండు, మూడు అంటూ మల్టిపుల్ బ్యాంకుల క్రెడిట్ కార్డులు యూజ్ చేస్తున్నారు. అయితే, వీటిని తెలివిగా వాడినప్పుడే మంచి బెనిఫిట్స్ లభిస్తాయి. అదే సరైన విధానంలో వాడకపోతే అప్పుల ఊబిలోకి లాగేస్తాయి. అంతలా ఛార్జీలు, వడ్డీ రేట్లు, ఇతర ఫీజులు వసూలు చేస్తుంటాయి క్రెడిట్ కార్డు జారీ సంస్థలు. అయితే, చాలా మంది ఆర్థిక అవసరాల నిమిత్తం క్రెడిట్ కార్డులతో క్యాష్ విత్ డ్రా చేస్తుంటారు. అలా విత్‌డ్రా చేసినప్పుడు ఎక్స్‌ట్రా ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందంటున్నారు ఆర్థిక నిపుణులు. మరి, ప్రస్తుతం క్రెడిట్ కార్డ్ క్యాష్ విత్ డ్రావల్‌పై ఈ ఛార్జీలు ఏం బ్యాంక్ కార్డ్‌లో ఎంత ఉన్నాయో ఈ స్టోరీలో తెలుసుకుందాం.క్రెడిట్ కార్డుతో వస్తువుల కొనుగోలు, ఆన్‌లైన్ సేవల చెల్లింపులే కాకుండా ఏటీఎంలో డబ్బులు కూడా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఏటీఎం లేదా బ్యాంకు ద్వారా మీ దగ్గర ఉన్న క్రెడిట్ కార్డ్ పరిమితి మేరకు క్యాష్ విత్‌డ్రా చేసుకోవడానికి కార్డుదారుడికి అనుమతి ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. ఇది సాధారణంగా కార్డు మొత్తం పరిమితిలో 20 శాతం వరకు ఉంటుందంటున్నారు.ఉదాహరణకు, మీ వద్ద రూ.1 లక్ష క్రెడిట్ పరిమితి ఉన్న ఒక క్రెడిట్ కార్డ్ ఉన్నట్లయితే మీరు ఆ కార్డు ద్వారా రూ. 20,000 వరకు క్యాష్ విత్‌డ్రా చేసుకోవడానికి అర్హులు. క్రెడిట్ కార్డ్‌లోని మిగిలిన మొత్తాన్ని ఇతర లావాదేవీల కోసం యూజ్ చేసుకోవచ్చంటున్నారు. అయితే, కార్డును ఉపయోగించి ఏటీఎం నుంచి డబ్బులు విత్‌డ్రా చేస్తున్నప్పుడు నగదు అడ్వాన్స్ ఫీజు, విత్‌డ్రా చేసిన మొత్తంపై వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని సూచిస్తున్నారు. అయితే, ఈ ఛార్జీలు అనేవి అన్ని క్రెడిట్ కార్డులకు సమానంగా ఉండవంటున్నారు. ఒక్కో బ్యాంకులో ఒక్కో విధంగా ఉంటాయని చెబుతున్నారు. క్రెడిట్ కార్డు సంస్థలు విధించే ఈ వడ్డీని రోజువారీగా చక్రవడ్డీ పద్ధతిలో లెక్కిస్తారు. వడ్డీ చెల్లించడం ఎంత లేట్ అయితే వడ్డీ భారం అంత పెరుగుతుందని గుర్తుంచుకోవాలి. సాధారణ షాపింగ్‌లా వీటికి ఎలాంటి క్రెడిట్ ఫ్రీ పీరియడ్ ఉండదు. మనీ విత్‌డ్రా చేసిన రోజు నుంచే వడ్డీ స్టార్ట్ అవుతుందంటున్నారు నిపుణులు. ఒకవేళ మీరు అత్యవసర పరిస్థితిలో క్రెడిట్ కార్డు ద్వారా మనీ విత్‌డ్రా చేస్తే, వీలైనంత త్వరగా ఈ మట్నత్తాన్ని తిరిగి చెల్లించడం బెటర్ అని సూచిస్తున్నారు.

# అత్యాధునిక ఏఐ మోడళ్లకు యాక్సెస్ బంద్

**ఆంత్రోపిక్ సంచలన నిర్ణయం! ,అమెరికా ఆదేశాలతో సేవలు నిలిపివేత**

**ఫేబుల్ 5, మిథోస్ 5 యాక్సెస్ బంద్ , జాతీయ భద్రత కారణమంటున్న అమెరికా**

**నిర్ణయాన్ని వ్యతిరేకించిన ఆంత్రోపిక్**




అమెరికా ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ఏఐ రంగంలో సంచలనంగా మారింది. ప్రముఖ కృత్రిమ మేధస్సు సంస్థ ఆంత్రోపిక్ తన అత్యాధునిక ఏఐ మోడళ్లైన క్లాడ్ ఫేబుల్ 5, మిథోస్ 5 సేవలను ప్రపంచవ్యాప్తంగా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా ప్రభుత్వం జారీ చేసిన ఎగుమతి నియంత్రణ ఆదేశాల నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వెల్లడించింది.విదేశీ పౌరులకు ఫేబుల్ 5, మిథోస్ 5 మోడళ్ల యాక్సెస్‌ను నిలిపివేయాలని అమెరికా ప్రభుత్వం ఆదేశించినట్లు ఆంత్రోపిక్ తెలిపింది. అయితే ఈ నిర్ణయానికి సంబంధించి పూర్తి వివరాలు తమకు ఇవ్వలేదని పేర్కొంది. జాతీయ భద్రతకు ముప్పు కలిగించే అవకాశం ఉందనే అనుమానంతోనే ఈ ఆదేశాలు జారీ చేసినట్లు కంపెనీ వెల్లడించింది.ప్రత్యేకంగా ఫేబుల్ 5 మోడల్‌లో భద్రతా వ్యవస్థలను సైతం బ్రేక్ చేసే సామర్థ్యం ఉందని అమెరికా అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. దీన్ని ఉపయోగించి సాఫ్ట్‌వేర్ లోపాలను గుర్తించడం లేదా సైబర్ దాడులకు సహకరించే ప్రమాదం ఉందని ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఆరోపణలను కంపెనీ అంగీకరించడం లేదు. పరిమిత స్థాయిలో ఉన్న ఓ లోపాన్ని కారణంగా చూపి ప్రపంచవ్యాప్తంగా సేవలను నిలిపివేయడం సరైన చర్య కాదని కంపెనీ అభిప్రాయపడింది. ఇదే విధానాన్ని మొత్తం ఏఐ పరిశ్రమపై అమలు చేస్తే కొత్త మోడళ్ల అభివృద్ధి, విడుదల తీవ్రంగా దెబ్బతింటాయని హెచ్చరించింది.ఇటీవలే ఆంత్రోపిక్ తన కొత్త తరం ఏఐ మోడల్‌గా ఫేబుల్ 5ను విడుదల చేసింది. దీనికి మిథోస్ క్లాస్ సామర్థ్యాలు ఉన్నాయని కంపెనీ ప్రకటించింది. సైబర్ సెక్యూరిటీ వంటి సున్నిత రంగాల్లో దుర్వినియోగం జరగకుండా ఇప్పటికే పలు భద్రతా పరిమితులు కూడా అమలు చేసింది.అయితే ఆంత్రోపిక్, అమెరికా ప్రభుత్వం మధ్య గత కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. ఆ దేశ సైన్యం కోసం దేశీయ నిఘా వ్యవస్థలు, పూర్తిస్థాయి ఆటోమేటెడ్ ఆయుధాల అభివృద్ధిలో తమ ఏఐ మోడళ్లను వినియోగించేందుకు కంపెనీ నిరాకరించినట్లు నివేదికలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ అంశంపై ప్రభుత్వంతో చర్చలు కొనసాగుతున్నాయని, వీలైనంత త్వరగా సేవలను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆంత్రోపిక్ వెల్లడించింది.

# అదరగొట్టిన స్పేస్‌ఎక్స్ ఐపీవో తొలిరోజే పెట్టుబడిదారులకు భారీ లాభాలు

ఎలాన్ మస్క్ నేతృత్వంలోని ఏరోస్పేస్ సంస్థ స్పేస్‌ఎక్స్ అమెరికా స్టాక్ మార్కెట్‌లో సంచలనం సృష్టించింది. తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) ద్వారా స్టాక్ మార్కెట్లో అడుగుపెట్టిన ఈ సంస్థ, మొదటి రోజే పెట్టుబడిదారులకు భారీ లాభాలను అందించింది. ఈ ఐపీవో విజయంతో ఎలాన్ మస్క్ ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా చరిత్ర సృష్టించారు.ఐపీవోలో 135 డాలర్ల ధరతో ప్రారంభమైన స్పేస్‌ఎక్స్ షేరు, ట్రేడింగ్ ముగిసే సమయానికి 19 శాతం లాభంతో 160.95 డాలర్ల వద్ద స్థిరపడింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ ఏకంగా 2.2 ట్రిలియన్ డాలర్లకు చేరింది. ఫలితంగా, స్పేస్‌ఎక్స్ ప్రపంచంలోనే ఆరవ అత్యంత విలువైన పబ్లిక్ కంపెనీగా అవతరించింది. చరిత్రలోనే అతిపెద్ద ఐపీవోలలో ఒకటిగా నిలిచిన ఈ ఆఫరింగ్ ద్వారా కంపెనీ సుమారు 75 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది.ఈ ఐపీవోకు సంస్థాగత, రిటైల్ పెట్టుబడిదారుల నుంచి భారీ డిమాండ్ లభించింది. సుమారు 350 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు రాగా, అందులో మూడింట ఒక వంతు మందికి షేర్లు దక్కలేదని సమాచారం. కేవలం రిటైల్ ఇన్వెస్టర్ల నుంచే 100 బిలియన్ డాలర్లకు పైగా డిమాండ్ రావడం విశేషం. 2026 ప్రారంభంలో మస్క్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కంపెనీ 'ఎక్స్‌ఏఐ'ని స్పేస్‌ఎక్స్ కొనుగోలు చేయడం, ఏఐ ఆధారిత వ్యాపార నమూనాలపై మార్కెట్లో ఉన్న ఉత్సాహం ఈ ఐపీవో విజయంలో కీలక పాత్ర పోషించాయని విశ్లేషకులు భావిస్తున్నారు.అయితే, కంపెనీ వాస్తవ ఆర్థిక పనితీరుకు, అధిక వాల్యుయేషన్‌కు మధ్య వ్యత్యాసం ఉందని కొందరు విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. 2026 మొదటి త్రైమాసికంలో స్పేస్‌ఎక్స్ 4.28 బిలియన్ డాలర్ల నికర నష్టాన్ని ప్రకటించిన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. గతంలో 2025లో డిజైన్ సాఫ్ట్‌వేర్ సంస్థ ఫిగ్మా ఐపీవో తొలిరోజు 250 శాతం పెరిగినా, ఆ తర్వాత లాభాలను కోల్పోయి ప్రస్తుతం ఐపీవో ధర కంటే 45 శాతం తక్కువకు ట్రేడ్ అవుతున్న ఉదంతాన్ని వారు ఉదహరిస్తున్నారు.ఇదిలా ఉంటే.. ఎలాన్ మస్క్ ట్రిలియనీర్ హోదాకు చేరుకోవడం అమెరికా రాజకీయాల్లో చర్చకు దారితీసింది. మసాచుసెట్స్ సెనేటర్ ఎలిజబెత్ వారెన్, కాలిఫోర్నియా ప్రతినిధి రో ఖన్నా వంటి డెమోక్రటిక్ చట్టసభ సభ్యులు దేశంలోని అత్యంత సంపన్నులపై సంపద పన్ను (వెల్త్ ట్యాక్స్) విధించాలనే డిమాండ్‌ను మరోసారి బలంగా వినిపిస్తున్నారు.



# పోరాటాల భోగి

చార్మింగ్ హీరో శర్వానంద్ నటిస్తున్న పానిండియా పిరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి'. సంపత్‌నంది దర్శకత్వంలో కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించిందని మేకర్స్ చెబుతున్నారు. ప్రస్తుతం కళాదర్శకుడు కిరణ్‌కుమార్ మన్నె ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్‌లో క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ని చిత్రీకరిస్తున్నారు. స్టంట్ కొరియోగ్రాఫర్ దిలీప్ సుబ్బరాయన్ నేతృత్వంలో తెరకెక్కిస్తున్న ఈ పోరాట సన్నివేశాలు ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ అనుభూతిని అందిస్తాయని, శర్వానంద్ తన రిస్కీ స్టంట్లతో సరికొత్త కోణాన్ని తెరపై ఆవిష్కరించనున్నారని మేకర్స్ చెబుతున్నారు. 20రోజుల పాటు జరిగే ఈ షెడ్యూల్‌లో సినిమాకు చెందిన కీలక భాగం పూర్తి కానున్నది. 1960ల నేపథ్యంలో తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని ఓ ఫిక్షనల్ విలేజ్‌లో జరిగే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపొందుతున్నదని, శర్వా కెరీర్‌లోనే చెప్పుకోదగ్గ సినిమాగా ఇది నిలుస్తుందని మేకర్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కిశోర్‌కుమార్ ఆరోకియా, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.

# సత్యదేవ్ సాహసం.. రావు బహదూర్ టీజర్ రిలీజ్



సత్యదేవ్ హీరోగా వస్తోన్న లేటేస్ట్ మూవీ రావు బహదూర్. ఈ చిత్రాన్ని దర్శకుడు వెంకటేష్ మహా తెరకెక్కిస్తున్నారు. గతంలో ఆయన డైరెక్ట్ చేసిన 'కేరాఫ్ కంచరపాలెం, ఉమామహేశ్వర ఉగ్రరూపస్య' చిత్రాలు టాలీవుడ్‌లో మంచి విజయాన్ని అందుకున్నాయి. మహేశ్‌బాబు, నమ్రాతా శిరోద్కర్ సొంత నిర్మాణ సంస్థ జీఎంబీ ఎంటైర్టైన్మెంట్స్ సమర్పణలో నిర్మిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో ఈ మూవీ రానుంది. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో సత్యదేవ్ రోల్ చూస్తుంటే విభిన్నంగా ఉండనుందని తెలుస్తోంది. డిఫరెంట్ లుక్స్‌లో సత్యదేవ్ అదరగొట్టేశారని అర్థమవుతోంది. ఈ ప్రాజెక్ట్‌లో సత్యదేవ్ పాత్ర సరికొత్తగా ఉండనుందని టీజర్‌తోనే స్పష్టమవుతోంది. ఈ చిత్రంలో వికాస్ ముప్పాల, దీపా థామస్, బాల పరాసర్, ఆనంద్ భారతి, ప్రణయ్ వాక, కునాల్ కౌశిక్, మాస్టర్ కిరణ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ జూలై 3న థియేటర్లలో సందడి చేయనుంది.

## నాగ్ 'సోగ్గాడే' సీక్వెల్ వాయిదా?.. ట్రాక్‌లోకి కింగ్ 100వ చిత్రం



కింగ్ అక్కినేని నాగార్జున ప్రతిష్ఠాత్మక 100వ చిత్రాన్ని 2027 సంక్రాంతి బరిలో దించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీంతో గతంలో అన్నపూర్ణ స్టూడియోస్ ప్రకటించిన 'సోగ్గాడే చిన్ని నాయన' సీక్వెల్ ప్రస్తుతానికి పక్కకు వెళ్లినట్లు ఇండస్ట్రీ వర్గాల నుంచి సమాచారం. రా కార్తీక్ దర్శకత్వంలో క్రైమ్ అండ్ మనీ హీస్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న నాగ్ 100వ సినిమా షూటింగ్ ఇప్పటికే సగానికి పైగా పూర్తయింది. ఈ ఏడాది ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు 'జైలర్ 2', 'విశ్వంభర', 'స్వయంభు' వంటి భారీ పాన్-ఇండియా చిత్రాలు విడుదలకు క్యూ కట్టడంతో, వాటితో పోటీ పడకుండా నేరుగా సంక్రాంతి సీజన్‌లో రావడమే మంచిదని నాగార్జున భావిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాలో చాలా కాలం తర్వాత ఈ చిత్రంలో నాగార్జున సరసన టబు నటిస్తుండగా, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. యంగ్ డైరెక్టర్ అయినప్పటికీ రా కార్తీక్ ఈ పీరియాడిక్ కథను, నాగార్జున విభిన్న షేడ్స్ లుక్‌ను అద్భుతంగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో నాగ్ లుక్ కోసం 'డీ-ఏజింగ్' టెక్నాలజీని కూడా వాడుతున్నారట. దసరా కానుకగా ఈ సినిమా ఫస్ట్ టీజర్ వచ్చే అవకాశం ఉంది.

# వెంకీమామ-అనిల్ రావిపూడి కాంబో.. బీచ్‌లో క్రేజీ అప్‌డేట్



ప్రతి సంక్రాంతికి హిట్ కొడుతున్న టాలీవుడ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి. ఈ ఏడాది కూడా మనశంకరవరప్రసాద్‌గారు మూవీతో సూపర్ హిట్ అందుకున్నారు. చిరంజీవి- వెంకీతో కలిసి ఫుల్ ఎంటర్‌టైన్ చేశారు. వీరిద్దరి కాంబోలో బాగానే వర్కవుట్ అయింది. ఇద్దరు స్టార్స్‌ను తీసుకుని కామెడీ ఎంటర్‌టైనర్ తెరకెక్కించడం ఒక్క అనిల్ రావిపూడికే సాధ్యమని టాలీవుడ్ సినీ ప్రియులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి కూడా మరోసారి టాలీవుడ్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. సంక్రాంతికి వస్తున్నాం అంటూ వెంకీమామతో బ్లాక్‌బస్టర్ కొట్టిన అనిల్.. మరోసారి ఎంటర్‌టైన్ చేసేందుకు వచ్చేస్తున్నారు. వెంకీతో పాటు కల్యాణ్ రామ్ కూడా ఈ సినిమాలో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ స్క్రిప్ట్ దాదాపు రెడీ అయిపోయింది. త్వరలోనే ఈ మూవీ సెట్స్ పైకి వెళ్లనుంది. ఈ నేపథ్యంలోనే అనిల్ రావిపూడి క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్‌కుమార్‌ను మ్యూజిక్ డైరెక్టర్‌గా ఎంచుకున్నారు. ఈ విషయాన్ని రొటీన్‌గా కాకుండా చాలా క్రేజీగా అనౌన్స్ చేశారు. వివాహ భోజనంబు చిత్రంలోని సుత్తి వీరభద్రరావు, బ్రహ్మానందం మధ్య బీచ్‌లో జరిగే ఓ సన్నివేశాన్ని రీక్రియేట్ చేశారు. ఈ వీడియో చాలా ఫన్నీగా ఆడియన్స్‌ను అలరిస్తోంది. ఆ సినిమాలో లాగే బీచ్‌లో జీవీ ప్రకాశ్‌ను ఇసుకలో పూడ్చి మరి మ్యూజిక్ కంపోజ్ చేయించారు. ఆ తర్వాత పాటల రచయితగా అనంత శ్రీరామ్ పని చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మూవీ ఇంకా సెట్స్‌పైకి వెళ్లకముందే అప్‌డేట్స్‌తో అనిల్ రావిపూడి సరికొత్తగా దూసుకెళ్తున్నారు. దీంతో వెంకీ మామ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.



# ప్రియదర్శి హీరోగా సుకుమార్, బన్నీవాస్ సినిమా

టాలీవుడ్‌లో ఇంట్రెస్టింగ్ కాంబో రెడీ అవుతున్నది. పానిండియా దర్శకుడు సుకుమార్, ప్రముఖ యువ నిర్మాత బన్నీ వాస్ కలిసి ప్రియదర్శి హీరోగా ఓ చిత్రాన్ని నిర్మించబోతున్నారు. బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడెవరు? ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎవరు? అనే విషయాలు త్వరలో మేకర్స్ వెల్లడించనున్నారు. క్రేజీ కాంబినేషన్‌లో రానున్న ఈ కొత్త సినిమా.. సినీ వర్గాల్లో ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

# గ్రామీణ కథతో డైరెక్షన్

హీరో కిరణ్ అబ్బవరం దర్శకుడిగా మెగాఫోన్ పట్టారు. ఆయన హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న కొత్త సినిమా చిత్రీకరణ శుక్రవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. దేవిక భట్ హీరోయిన్‌గా నటించనున్న ఈ చిత్రంలో శరత్‌కుమార్, సాయికుమార్ ప్రధాన పాత్రల్లో నటించనున్నారు. ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్ సుధాకర్ చాగంటి ఈ సినిమాను నిర్మిస్తుండగా సురేష్ ఎర్ర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రీ లుక్ తరహాలో శుక్రవారం ఈ సినిమా కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. 'ఏక్ దమ్ బిందాస్ పకానే వాలే' అన్నది ఈ సినిమా ట్యాగ్‌లైన్. "దర్శకుడిగా పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్ కథను సిద్ధం చేశారు కిరణ్ అబ్బవరం. ఈ చిత్రానికి కిరణ్ కథారచయితగా, హీరోగా, స్క్రీన్ ప్లే రైటర్‌గా, దర్శకుడిగా చేస్తున్నారు. యూత్‌ను, కుటుంబ ప్రేక్షకులను మెప్పించే ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉంటుంది" అని యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: భీమ్స్ సిసిరోలియో, కెమెరా: విశ్వాస్ డేనియల్.



PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314